Licensed to post without Prepayment No. J/Nellore/003/2018-20 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03

నెల్లూరు, 31.08.2018, శుక్రవారం

సంపుటి : 38 సంచిక : 13

పేజీలు : 12, వెల : ₹ 5

కేర్
డా॥ ఆలూరు స్వరూప్ కుమార్ రెడ్డి M.D.S.
Professor - Department of Conservative Dentistry
Specialist - Cosmetic, Lasers & Implant Dentistry
సూపర్ స్పెషాలిటి దంత వైద్యశాల
పొగతోట, నెల్లూరు ✆ 9247004747
ఉచిత (క్యాష్‌లెస్) దంత వైద్యసేవలు :
• రాష్ట్ర పోలీస్ ఉద్యోగులకు, కుటుంబ సభ్యులకు ఆరోగ్య భద్రత
• రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు EHS (ఎంప్లాయిస్ హెల్త్ స్కీము)

# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి

www.lawyerteluguweekly.com

## అమ్మకానికి ఆంధ్రా

- బ్రాండ్ అమరావతి కాస్తా... బాండ్ల అమరావతి అయ్యింది
- అప్పు చేసి కట్టే రాజధానితో... రాష్ట్ర ప్రజలకు తిప్పలు



మనం ఒక సొంత ఇంటిని కట్టుకోవాలి. మన దగ్గర పది లక్షల రూపాయలే వున్నాయనుకుందాం. ఓ ఐదు లక్షల్లో పది, పదిహేను అంకణాల స్థలం కొంటాం. మిగతా ఐదు లక్షల్లో ఇల్లు కట్టుకుంటాం. మరీ అత్యవసరమనుకుంటే యాభైవేలో లక్షో అప్పు చేస్తాం. తీర్చలేనంత బాకీ కాదు కాబట్టి. దీంతో ఇబ్బంది కూడా ఉండదు. అలా కాకుండా...

(మిగతా 11వ పేజీలో)

## సీతయ్య ఇక లేడు

11తో

• నందమూరి హరికృష్ణ దుర్మరణం







మహిమలూరు... నెల్లూరుజిల్లా ఆత్మకూరు మండలంలోని ఓ చిన్న పల్లెటూరు. గట్టిగా వెయ్యి గడపలున్న గ్రామమది. ఎన్నికలప్పుడు రాజకీయ నాయకులకు, జనాభా లెక్కలప్పుడు అధికారులకు మాత్రమే గుర్తొచ్చే ఊరు! అలాంటి ఊరు ఇప్పుడు దేశవ్యాప్తంగా మారుమ్రోగుతోంది! దేశంలో అందరికీ పరిచయమైంది. చాలామంది ఉన్నత చదువులకు ఊరు వదిలి వెళ్లేటప్పుడు పుట్టిన ఊరికి పేరు తెస్తామని చెబుతుంటారు. అలా ఎంతమంది మాటను నిలబెట్టుకున్నారో తెలియదు గాని, తన గ్రామాన్ని చరిత్ర పుటల్లో నిలిపి జన్మభూమి ఋణాన్ని తీర్చుకున్నాడు డాక్టర్ గుండ్ర సతీష్‌రెడ్డి! అవును... ఆయన వల్ల ఈరోజు ఆయన పుట్టి పెరిగిన మహిమలూరుకే చెప్పలేనంత కీర్తి వచ్చింది.

డిఆర్‌డిఓ సైంటిస్ట్‌గా, డైరెక్టర్‌గా, కేంద్ర రక్షణ మంత్రి శాస్త్రీయ సలహాదారుడిగా మనకు ఇంతవరకు పరిచయమైన గుండ్ర సతీష్‌రెడ్డి మరో మైలురాయిని దాటాడు. దేశ రక్షణకు గుండెకాయ లాంటి డిఆర్‌డిఓ(రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ)కు ఛైర్మెన్‌గా ఎంపికయ్యారు. ఇది పదవి కాదు... హోదా అంతకన్నా కాదు. దేశ భద్రతకు సంబంధించిన అతిపెద్ద బాధ్యత! సతీష్‌రెడ్డి శక్తి సామర్థ్యాలను,

(మిగతా 11వ పేజీలో)




శ్రద్ధాంజలి

వేలమంది విద్యార్థుల జీవితాలలో వెలుగు నింపిన విద్యావేత్త,
మా కళాశాల అభివృద్ధికి నిరంతరం పాటుపడిన
మా కళాశాల ఛైర్మెన్

డా॥ ఐ.గోపాల్‌రెడ్డి గారు

తేది. 27.08.2018 సోమవారం స్వర్గస్తులైనారు.
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
వారి కుటుంబసభ్యులకు
మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.

నేదురుమల్లి రామ్‌కుమార్
కరస్పాండెంట్
ఎన్‌బికెఆర్‌ఐఎస్‌టి

పెద్దకర్మ:
తేది. 06.09.2018 గురువారం, నెల్లూరు హరనాథపురం,
5వ వీధిలోని వారి స్వగృహము నందు జరుగును.

# పట్టుదల వీడండి.. సమస్యలు తీర్చండి

## - నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్



ప్రజల సమస్యలు వింటున్న నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్

నెల్లూరు నగరంలో పారిశుద్ధ్య కార్మికులు తమ సమస్యలు తీర్చాలంటూ గత రెండు వారాలుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని, ఇకనైనా పాలకులు పట్టుదల వీడి వారి సమస్యలు తీర్చాలని నెల్లూరు నగర ఎమ్మెల్యే డా. అనిల్‌కుమార్‌యాదవ్ అన్నారు. ప్రజాదీవెన కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 28న ఆయన నగరంలోని 11వ డివిజన్ ఎన్టీఆర్‌నగర్, చెరుకుతోట ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీఓ నెంబర్. 279ని రద్దు చేసి తమ జీవితాలు బాగుపరచాలని, కార్మికుల సమ్మె కారణంగా నగరంలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయిందని, ప్రజలు నానా ఇబ్బందులు పడుతూ రోగాల బారిన పడుతున్నా మంత్రి నారాయణ ఆ కార్మికులతో సంప్రదింపులు జరపకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో గోతం బాలకృష్ణ, కొండంరెడ్డి గిరిధర్‌రెడ్డి, కొట్టె నారాయణ, తదితరులు పాల్గొన్నారు.


# రైతుల ఇళ్లకు ప్రణాళికలు సిద్ధం చేయండి

## - అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం



సమీక్షా సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆర్.ముత్యాలరాజు

ముత్తుకూరు మండలం నేలటూరు పాళెం, మాదరాజుగూడూరు, నేలటూరు పాళెం ఎస్‌సి కాలనీల్లో ఏపి జెన్‌కోకు పొలాలు కేటాయించిన రైతులకు ఇళ్లను ఏర్పాటుచేసేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆర్. ముత్యాలరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆగస్టు 27న కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఆక్వాసాగు కోసం ముందుకొచ్చేవారు జిఓ నంబరు. 7ను అనుసరించి తగు అనుమతులు తీసుకునేందుకు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. నక్కలమిట్ట వద్ద 36 నూతన జంటలకు సంబంధించి ప్రభుత్వ నిబంధనల మేరకు ఇళ్ళ వసతికై 3 లక్షల వంతున కంపెనీ యాజమాన్యం జమచేసి ఉన్నదని తెలిపారు. అదేవిధంగా, పర్యావరణ పరిరక్షణకు సంబంధించి జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, కాలుష్య నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కమిటీ అధ్యయనం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెట్రిసెల్వి, తహశీల్దార్లు చెన్నయ్య, సుధాకర్, పుల్లయ్యతో పాటు ఏపి జెన్‌కో అధికారులు పాల్గొన్నారు.



సింహపురి సమాచారం

# రిచ్ హాస్పిటల్‌లో

## బాలికకు అరుదైన శస్త్ర చికిత్స



వివరాలను వెల్లడిస్తున్న డా. రవికుమార్

నెల్లూరు పొగతోటలోని రిచ్ చిన్న పిల్లల హాస్పిటల్‌లో తొమ్మిదేళ్ళ బాలికకు క్లిష్టమైన, అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఆగస్టు 25న రిచ్ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రిచ్ హాస్పిటల్ ఛైర్మన్ డా. టి. రవికుమార్ వివరాలను వెల్లడించారు. నెల్లూరు జిల్లా యస్‌ఆర్‌పురంకు చెందిన గాయత్రి(9) గత 5నెలలుగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ ఉండడంతో తల్లిదండ్రులు ఆ బాలికను రిచ్ హాస్పిటల్‌కు తీసుకురావడం జరిగిందన్నారు. వెంటనే ఆ బాలికకు ట్యూమర్ మార్కర్స్ పరీక్ష, సిటిస్కాన్ చేసి గాయత్రి అండాశయం ఎడమప్రక్క పెద్దగడ్డ(10 సెంమీ) ఉన్నట్లు గ్రహించినట్లు తెలిపారు. ఆ గడ్డ వల్ల మూత్రాశయం, మూత్రనాళాలు, చుట్టు ప్రక్కల ఉన్న ప్రేగులు పూర్తిగా దెబ్బతినడంతో శస్త్ర చికిత్స ద్వారా తొలగించడమే కాకుండా వాటిని అన్నిటిని బాగుచేసి శస్త్ర చికిత్సను విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు. ఈ శస్త్ర చికిత్సను రిచ్ హాస్పిటల్ పీడియాట్రిక్ సర్జరీ విభాగ అధిపతి డా. పవన్ కుమార్ ఆధ్వర్యంలో చిన్నపిల్లల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు అనస్థటిస్ట్ డా. గోవింద్, పోస్టు ఆపరేటివ్ కేర్ అందించిన ఇంటిస్థివిస్ట్ డా. జి.నారాయణస్వామి, డా. హజరత్, డా. నజీర్‌లు నిర్వహించారని, వీరిని అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డా. పవన్ కుమార్, డా. ఎన్ టి ఆర్ వైద్యసేవ జిల్లా కో-ఆర్డినేటర్ డా. దయాకర్ పాల్గొన్నారు.

## కేరళ సీఎంకు
# కోటి విరాళం అందించిన గౌతమ్



కేరళ వరద బాధితుల సహాయార్థం కోటి రూపాయల విరాళం ప్రకటించిన ఆత్మకూరు ఎమ్మెల్యే, కెఎంసి కన్‌స్ట్రక్షన్స్ అధినేత మేకపాటి గౌతమ్‌రెడ్డి ఆగస్టు 29వ తేదీ తిరువనంతపురంలో కేరళ సీఎం పినరయి విజయన్‌ను కలిసి ఆ విరాళం అందజేశారు. ప్రకృతి విపత్తు నుండి కేరళ ప్రజలు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మేకపాటి గౌతమ్ మానవతా సాయాన్ని సీఎం విజయన్ అభినందించారు.

## కేరళ వరద బాధితులకు
# స్వామిదాస్ స్కూలు విరాళం



కేరళ వరద బాధితులకు నెల్లూరు బాలాజీ నగర్‌లోని శ్రీ బి.స్వామిదాస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ యాజమాన్యం, విద్యార్థులు కలిసి రూ.40 వేలు విరాళాలను సేకరించి ఆగస్టు నెల 29న నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో చెక్కుద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, హెచ్‌యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చైతన్య రథసారధికి నివాళులు



తండ్రిని కోల్పోయి విలపిస్తున్న జూ. ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్‌లను ఓదారుస్తున్న మంత్రి సోమిరెడ్డి

చైతన్య రథసారధి, మాజీ పార్లమెంటు సభ్యులు నందమూరి హరికృష్ణ మృతి పట్ల జిల్లా తెలుగుదేశం నాయకులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. నందమూరి హరికృష్ణ మృతిపట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తీవ్ర సంతాపం తెలిపారు. ఆయన మృతి బాధాకరమని, ఆయన మరణం నందమూరి కుటుంబానికే కాదు, తెలుగుదేశం పార్టీకే తీరని లోటని పేర్కొన్నారు.

నెల్లూరులోని జిల్లా టీడీపీ కార్యాలయంలో 29వ తేదీ హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర, మాజీమంత్రి టి.రమేష్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు టి.అనూరాధ, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కిలారి వెంకటస్వామినాయుడు, మాజీఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, టీడీపీ నాయకులు ధర్మవరం సుబ్బారావు, బి.మనోహర్‌రెడ్డి తదితరులు నివాళులర్పించారు.



హరికృష్ణకు నివాళులర్పిస్తున్న తెలుగుదేశం నేతలు

# జిల్లాలో పిఏసి పర్యటన

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అధ్యక్షతన కమిటీ సభ్యులు సోమ, మంగళవారాలలో జిల్లాలో పర్యటించారు. సోమవారం నెల్లూరు కలెక్టరేట్‌లోని గోల్డెన్ జూబ్లీ హాల్‌లో రెవెన్యూ, ఇతర ప్రభుత్వ శాఖలు, కృష్ణపట్నం పోర్టు అధికారులతో కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించింది. కాగ్ నివేదికపై బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సమీక్షిస్తూ పోర్టులో ప్రభుత్వ వాటా ఎంత? శిక్షణ పొందిన సిబ్బంది వున్నారా? ఎన్ని బెర్తులు వాడుకలో వున్నది అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. కృష్ణపట్నం పోర్టు ద్వారా ఏ సరుకులు ఎగుమతి అవుతున్నాయి, ఏవి దిగుమతి అవుతున్నాయన్నది తెలుసుకున్నారు. కంటైనర్ ఎగుమతులు, దిగుమతుల గురించి ఆరా తీసారు.





నెల్లూరు గోల్డెన్‌జూబ్లీ హాల్లో అధికారులతో మాట్లాడుతున్న బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

అలాగే ఆరోజు బుగ్గన వెంకటేశ్వరపురంలో హౌస్ ఫర్ ఆల్ గృహ సముదాయాలను పరిశీలించారు. పెన్నానదికి వరదొస్తే ఈ ఇళ్ళల్లో ప్రజలు ఏం కావాలంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. అలాగే నగరంలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను బుగ్గన పరిశీలించారు.

మంగళవారం శ్రీహరికోటలోని షార్ సెంటర్‌ను సందర్శించారు. ప్రయోగ వేదికలను మిషన్ కంట్రోల్ సెంటర్‌ను చూసారు. అనంతరం పులికాట్ సరస్సును సందర్శించారు. అలాగే సూళ్ళూరుపేటలో చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయానికి వెళ్ళి అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కమిటీ సభ్యులు అప్పలనాయుడు, పిల్లి సుభాష్‌చంద్రబోస్, పి.విష్ణుకుమార్‌రాజు, బీద రవిచంద్ర, కలెక్టర్ ముత్యాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల మనసు దోచే సిఎంఆర్




డ్రా తీసి విజేతలను ప్రకటిస్తున్న బీద రవిచంద్ర, నుడా శీనయ్య, డా॥ జడ్‌యస్ తదితరులు

నెల్లూరులోని సీఎంఆర్ షాపింగ్ మాల్ వార్షికోత్సవం, శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ఆగస్టు 22వ తేదీ నుంచి నిర్వహిస్తున్న డ్రాలో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు నగర కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ డా. జడ్.శివప్రసాద్ చేతుల మీదుగా ఆగస్టు 27న బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లాడుతూ సీఎంఆర్ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 15 రోజులుపాటు డైలీ డ్రా నిర్వహించి అయిదుమంది విజేతలకు బంగారు నెక్లెస్, డైమండ్ ముక్కు పుడక, సిల్వర్ బౌల్, పట్టుచీర, మైక్రోఓవెన్ అందజేయడం ఆనందదాయకమన్నారు. నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శీనయ్య మాట్లాడుతూ చందన, సీఎంఆర్ సంస్థలు సింహపురి మహిళల అభిరుచులకు అనుగుణంగా సరికొత్త, అధునాతన డిజైన్లతో, వస్త్రాలను సరసమైన ధరలతో అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ అధినేత మావూరి శ్రీనివాసరావు, అలంకార్ పెంచలయ్య శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

● కాలధర్మం
## విద్యావేత్త స్ఫూర్తిప్రదాత ఐ.గోపాల్‌రెడ్డి కన్నుమూత

తన సుదీర్ఘ ప్రస్థానంలో వేలాదిమంది ఇంజనీర్లను దేశ, విదేశాలకు అందించి వారి కుటుంబాలలో స్వర్ణకాంతులు నింపిన విద్యావేత్త, చదువులతల్లి ముద్దుబిడ్డ, విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్‌ఐఎస్‌టి ఛైర్మన్ ఇస్కా గోపాల్‌రెడ్డి ఇక లేరు. ఆయన తన 81వ యేట ఆగస్టు 27వ తేదీన స్వర్గస్తులైనారు. గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో వున్న ఆయనను కుటుంబ సభ్యులు అపోలో ఆసుపత్రిలో చేర్చి చికిత్సనందిస్తూ వచ్చారు. అయితే ఆరోగ్యం కుదుటపడక పరిస్థితి విషమించి ఆయన తుదిశ్వాస విడిచారు. గోపాల్‌రెడ్డికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇంజనీరింగ్ పట్టభద్రులైన గోపాల్‌రెడ్డి.. 1979లో ఎన్‌బికెఆర్ విద్యాసంస్థలకు ఫౌండర్ ప్రిన్సిపాల్‌గా పనిచేసారు. 1991లో అనంతపురం జెఎన్‌టియు వైస్‌ఛాన్సలర్‌గా పనిచేసారు. ఆ తర్వాత ఎన్‌బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఆ కళాశాల ఛైర్మన్‌గా విధులు నిర్వహిస్తూ వచ్చారు. స్వర్గీయ నేదురుమల్లి జనార్థన్ రెడ్డికి గోపాల్‌రెడ్డి అత్యంత సన్నిహితుడు. ఇద్దరూ కలిసి విఆర్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుకున్నారు. గోపాల్‌రెడ్డి అంటే నేదురుమల్లి జనార్థన్‌రెడ్డికి ఎంతో నమ్మకం, అభిమానం! ఆ నమ్మకంతోనే ఆయనకు ఎన్‌బికెఆర్‌ఐఎస్‌టి బాధ్యతలు అప్పగించాడు. గోపాల్‌రెడ్డి కూడా స్నేహితుడు తనపై వుంచిన నమ్మకాన్ని వమ్ము చేయలేదు. ఎన్‌బికెఆర్‌ఐఎస్‌టిని రాష్ట్రంలోనే అత్యుత్తమ కాలేజీగా తీర్చిదిద్దడానికి శాయశక్తులా కృషి చేసాడు. ఈరోజు



ఎన్‌బికెఆర్‌ఐఎస్‌టి ప్రగతిలో గోపాల్‌రెడ్డి పాత్ర మరువలేనిది. ఎన్‌బికెఆర్ కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులతో ఆయన బంధం మరపురానిది. అందుకే వారంతా కూడా ఆయన చనిపోయాడన్న వార్తను జీర్ణించుకోలేకపోతున్నారు. డాక్టర్ గోపాల్‌రెడ్డి మృతి పట్ల ఎన్‌బికెఆర్‌ఐఎస్‌టి కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి, ఎన్‌బికెఆర్‌ఐఎస్‌టి డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్‌లు తీవ్రదిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన మృతికి సంతాప సూచకంగా ఎన్‌బికెఆర్ విద్యా సంస్థలకు 28వతేదీ సెలవు ఇచ్చారు. ఒక గొప్ప విద్యాదాత గోపాల్‌రెడ్డి. 'లాయర్' పత్రిక వ్యవస్థాపకులు స్వర్గీయ తుంగా రాజగోపాలరెడ్డికి కూడా గోపాల్‌రెడ్డి అత్యంత ఆత్మీయుడు. గోపాల్‌రెడ్డి మృతికి సంతాపం తెలుపుతూ వారి కుటుంబసభ్యులకు సానుభూతి తెలుపుతోంది 'లాయర్'.



గోపాల్‌రెడ్డికి నివాళులర్పిస్తున్న ఎన్‌బికెఆర్ ఐఎస్‌టి డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్

# 'ప్రభా'తం

అభివృద్ధిలో వెనుకబడివున్నాం... అగ్రదేశాలతో పోలిస్తే ఆర్థికవృద్ధి రేటులో వెనుకబడి వున్నాం... రక్షణ రంగంలో ఇంకా పుంజుకోవాలి... అంతరిక్ష పరిశోధనలపై ఇంకా సాధించాల్సిందెంతో వుంది. సైన్స్‌లో అగ్రదేశాల వేగాన్ని అందుకోలేకపోతున్నాం... ఉత్పత్తుల్లో వేగం పెంచలేకపోతున్నాం... శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో సాధించాల్సిన పురోగతి ఎంతో వుంది... అగ్రదేశాలతో పోలిస్తే భారతదేశం చాలారంగాలలో వెనుకబడేవుంది. ఒప్పుకుందాం! ఆ రంగాలలో వేగవంతమైన పురోగతికి కృషి చేద్దాం. అయితే అగ్రరాజ్యాలలో లేని విధంగా భారతదేశంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా కేంద్ర ఎన్నికల కమిషన్ భారత దేశంలో ఎన్నికలను నిర్వహిస్తోంది. దాదాపు 20ఏళ్ళ క్రితమే దేశంలోకి ఈవిఎంలు ప్రవేశించాయి. దేశంలోని 544 లోక్‌సభ స్థానాలు, 25 రాష్ట్రాలలో ఆనాడే ఈవిఎంల ద్వారా ఎన్నికలను నిర్వహించి ఎన్నికల ప్రక్రియను అత్యంత సులభతరం చేసింది మన ఎన్నికల కమిషన్!

అయితే ఇప్పుడు పలు రాజకీయపార్టీలకు ఈవిఎంలు నచ్చడం లేదు. ముఖ్యంగా ప్రతిపక్ష కాంగ్రెస్‌తో పాటు వామపక్ష పార్టీలు, బీజేపీని వ్యతిరే కించే ప్రాంతీయ పార్టీలు ఈవిఎంలను వ్యతిరేకిస్తు న్నాయి. పాత పద్ధతిలో మళ్ళీ బ్యాలెట్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతున్నాయి. అమెరికా వంటి అగ్రరాజ్యంలో కూడా ఇంకా బ్యాలెట్ ద్వారానే ఎన్నిక లను నిర్వహిస్తున్నారని, అలాంటిది మన దేశంలో ఈవిఎంల ద్వారా ఎన్నికలను నిర్వహించాల్సిన అవసరమేముందన్నది ఈ పార్టీల ధర్మసందేహం! అంతేగాని ఎన్నికల ప్రక్రియలో అమెరికా కూడా చేపట్టలేనటువంటి అధునాతన ఓటింగ్ విధానాన్ని మనం అనుసరిస్తున్నామనే స్పృహ ఈ పార్టీలకు లేకుండాపోయింది.

సెప్టెంబర్ 27వ తేదీన ఢిల్లీలోని ఎన్నికల కమిషన్ కార్యాలయంలో ఈ ఏడాది చివర్లో జరుగనున్న నాలుగు రాష్ట్రాల ఎన్నికలతో పాటు, 2019 ఏప్రిల్, మే నెలల్లో నిర్వహించే లోక్‌సభ ఎన్నికలపై చర్చించేందుకు ఎన్నికల కమిషన్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. గుర్తింపు వున్న 7 జాతీయ పార్టీలను, 51 రాష్ట్ర స్థాయి పార్టీలను సమావేశానికి ఆహ్వానించగా 41 పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఈవిఎంలపైనే ప్రధాన చర్చ జరిగింది. ఈవిఎంల ట్యాంపరింగ్ జరుగుతుందని కాంగ్రెస్‌తో పాటు సమాజ్‌వాదీ పార్టీ, బహుజనసమాజ్ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్‌లు వాదించాయి. బీజేపీ మినహా 6 జాతీయ పార్టీలు ఈవిఎంలను వ్యతిరేకిస్తూ బ్యాలెట్‌కు మద్దతు పలికాయి. రాష్ట్ర పార్టీలలోనూ ఎక్కువ పార్టీలు బ్యాలెట్ వైపే మొగ్గు చూపడం ఆశ్చర్యం కలిగించే పరిణామం.

కాంగ్రెస్, ఎస్పీ, బిఎస్పీ, తృణమూల్ కాంగ్రెస్ వంటి పార్టీలు గతంలోనూ ఈవిఎంల పనితీరుపై ఎన్నోసార్లు సందేహాలు వ్యక్తం చేసాయి. ఎన్నికల కమిషన్ అధికారులు కూడా ఈవిఎంల పనితీరును ప్రయోగాత్మకంగా వారి ముందే చూపించి సందేహాలు నివృత్తి చేసారు. అయినా ఈవిఎంలపై వీళ్ళ మనసుల్లో నాటుకుపోయిన అనుమానపు బీజాలు మొలకెత్తి మహావృక్షాలుగా ఎదిగాయేగాని, ఆ అనుమానం చావలేదని నిన్నటి ఎన్నికల కమిషన్ నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఋజువైంది.

ఈవిఎంలపై కొన్ని విపక్షాలు వ్యక్తం చేస్తున్న అనుమానాలకు ప్రధాన కారణం గత నాలుగేళ్ళలో దేశంలోని పలు రాష్ట్రాలలో అధికార బీజేపీ సాధించిన విజయాలే! దేశంలోని 29 రాష్ట్రాలకు గాను 20 రాష్ట్రాలలో మిత్రపక్షాలతో కలిసి బీజేపీ అధికారంలో వుంది. కొన్ని రాష్ట్రాలలో బీజేపీ విజయాలను అనుమానించాల్సిన అవసరం లేదు. త్రిముఖ పోటీ ఏర్పడి హంగ్ ఫలితాలు వస్తాయనుకున్న ఉత్తరప్రదేశ్‌లో బీజేపీకి 300కుపైగా సీట్లు రావడం సమాజ్‌వాదీ, బిఎస్పీ పార్టీలను ఖంగుతినేలా చేసింది. యూపి ఫలితాలు వెల్లడించిన రోజునే మెదడు మొద్దుబారిపోయిన ఈ పార్టీల నేతలు అఖిలేష్ యాదవ్, మాయావతిలు ఈవిఎంల టాంపరింగ్ జరిగిందంటూ పెద్దఎత్తున ఆరోపణలు చేసారు. అలాగే బీజేపీ ఉనికేలేని అస్సాం, త్రిపుర వంటి రాష్ట్రాలతో పాటు, అనూహ్యంగా హర్యానాలో అధికారం చేజిక్కించుకోవడం, ఈసారి ఖాయంగా అధికారం కోల్పోతుందనుకున్న గుజరాత్‌లో బీజేపీ తిరిగి విజయకేతనం ఎగుర వేయడం వంటివి ఈవిఎంలపై విపక్షాల అనుమానం బలపడడా నికి కారణమయ్యాయి.

అయితే ఈవిఎంల ట్యాంపరింగ్‌కు అవకాశమే వుంటే మరి బీజేపీ ఢిల్లీ ఎన్నికల్లో అంత ఘోరంగా ఎందుకు ఓడిపోయినట్లు? పంజాబ్‌లో ఎందుకు అధికారం కోల్పోయినట్లు? యూపీలో జరిగిన రెండు లోక్‌సభ ఉపఎన్నికల్లో ఎందుకు దారుణ పరాజయా లను చవిచూసినట్లు? ఈవిఎంల ట్యాంపరింగ్‌కు అవకాశమే వుంటే కర్నాటకలో ఎందుకు ఓడిపోయినట్లు? ప్రజలు తమను ఏ కారణంతో తిరస్కరించారనే దానిపై ఆలోచించుకోవాల్సింది పోయి రాజకీయ పార్టీలు తమ పరాజయాలకు ఈవిఎంలే ప్రధాన కారణం అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి.

ఎన్నికల కమిషన్ చెప్పినట్లు ఎన్నికల ప్రక్రియలో మళ్ళీ బ్యాలెట్ విధానాన్ని తీసుకురావడమంటే పోలింగ్‌బూత్‌ల ఆక్రమణకు తెరతీయడమే! హింసను ప్రేరేపించడమే! నిజమే, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఇప్పటికీ బ్యాలెట్ విధానమే వుంది. అయితే మన దేశంలోలాగా అక్కడ బూత్‌ల ఆక్రమణ, రౌడీగ్యాంగ్‌ల స్వైరవిహారం, రిగ్గింగ్ వంటి దుశ్చర్యలు వుండవు. బ్యాలెట్ విధానంలోనూ వారి ఓటింగ్ ఎంతో ప్రశాంతంగా జరుగుతుంది. కాని, మన దేశంలో మళ్ళీ బ్యాలెట్‌ను ప్రవేశపెడితే తెరమరుగైన ఎన్నికల హింసా సంస్కృతికి తిరిగి ప్రాణం పోసినట్లే అవుతుంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల వ్యవస్థ అయిన భారత్‌లో ఎన్నికల ప్రక్రియకు ఈవిఎంలే మేలు. ప్రతి ఓటును ఆధార్‌తో అనుసంధానం చేసి, ఈవిఎంలపై ఇంకా ఏవైనా సందేహాలుంటే వాటిని నివృత్తి చేసి, ఎన్నికల సంస్కరణలలో ఇంకొంచెం ముందుకుపోవాలి. అంతేగాని, బూజు పట్టిన బ్యాలెట్ తెచ్చి మళ్ళీ ఎన్నికలను రక్తసిక్తం చేయాల్సిన అవసరం లేదు.




## బ్యాలెట్ పైనే మోజు

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఇప్పటికీ బ్యాలెట్ విధానమే వుంది. అయితే మన దేశంలోలాగా అక్కడ బూత్‌ల ఆక్రమణ, రౌడీగ్యాంగ్‌ల స్వైరవిహారం, రిగ్గింగ్ వంటి దుశ్చర్యలు వుండవు. బ్యాలెట్ విధానంలోనూ వారి ఓటింగ్ ఎంతో ప్రశాంతంగా జరుగుతుంది. కాని, మన దేశంలో మళ్ళీ బ్యాలెట్‌ను ప్రవేశపెడితే తెర మరుగైన ఎన్నికల హింసా సంస్కృతికి తిరిగి ప్రాణం పోసినట్లే అవుతుంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల వ్యవస్థ అయిన భారత్‌లో ఎన్నికల ప్రక్రియకు ఈవిఎంలే మేలు.

---

## శ్రీ రంగనాథాలయంలో
# ముగిసిన పవిత్రోత్సవాలు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నెల్లూరు రంగనాయకులపేటలోని శ్రీ రంగనాథస్వామివారి దేవస్థానంలో అయిదురోజులుగా ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలు ఆగస్టు 26తో ముగిశాయి. ఆలయ ప్రధాన అర్చకుడు కిడాంబి జగన్నాథాచార్యులు, అర్చకుడు నిశింద సుదర్శనాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ఈ సందర్భంగా ఉదయం నిత్య హోమం, గోపురోత్సవం, పూర్ణాహుతి, నవకలశ స్నపన తిరుమంజనం, మహాకుంభప్రోక్షణ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేసి స్వామివార్లను దర్శించు కున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్దన్‌రెడ్డి పర్య వేక్షణలో ఈ వేడుకలు జరిగాయి.

# వైయస్సార్సీపీలోకి విద్యార్థులు

నెల్లూరు నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన దాదాపు 200 మంది విద్యార్థులు వైయస్సార్ సీపీ నేత దార్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆగస్టు 25న నెల్లూరులోని రాజన్నభవన్‌లో నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం నిత్యం పోరాడుతున్న జగన్ మోహన్‌రెడ్డికి ప్రతిఒక్కరూ అండగా నిలవాలని కోరారు. వందలాది మంది విద్యార్థులు పార్టీలో చేరడం హర్షణీయమన్నారు. కల్యాణ్, జానా జగదీష్, రాకేష్, బిన్నీ, ఖాజా, బన్నీ, శీను, అశోక్, చరణ్, ప్రేమ్, కల్యాణ్, హరికృష్ణ, కిషోర్, కామేష్, తదితరులు పార్టీలో చేరారు. కార్పొరేటర్ రూప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్‌కు రాఖీలు కట్టిన బ్రహ్మకుమారీలు

రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని ఈనెల 25 వతేదీ సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రేవు ముత్యాల రాజుకు బ్రహ్మకుమారీలు రాఖీ కట్టి తమ అనుబంధాన్ని చాటుకున్నారు. అనం తరం వారు కలెక్టర్‌కు జ్ఞాపికనందించి రాఖీ పౌర్ణమి శుభా కాంక్షలు తెలిపారు.

# రాహుల్ తింగరోడే!

రాహుల్‌గాంధీకి భారతీయ సంస్కృతిపై పూర్తి అవగాహన లేకుండా పోయింది. అతని మైండ్‌సెట్ సగం ఇటలీ భావజాలంతో భర్తీ అయి నట్లుంది. భారతదేశంలో మగవారికి ఆడవారిని గౌరవించడం తెలియదని విదేశాల్లో మాట్లాడడం భారతీయ సమాజం పట్ల అతనికున్న చులకన భావానికి నిదర్శనం. భారతీయులకు మహిళల పట్ల గౌరవం లేకుంటే ఆయన నాన్నమ్మ ప్రధాని అయ్యిందేదా? ఆయన తల్లి సోనియా యూపిఏ ఛైర్‌పర్సన్‌గా మారి పదేళ్ళు రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరించగలిగేదా? ఏ దేశానికి లేని విధంగా భారతదేశాన్నే భారత మాత అని పిలుచు కుంటాం. ఆడవారిని దేవతలుగా పూజించే పుణ్యభూమి ఇది. ఈ భూమిపై ప్రవహించే నదులన్నింటికీ వారి పేర్లే! రాహుల్ భారతీయ సంస్కృతి గురించి పూర్తిగా తెలుసుకుని మాట్లాడడం మంచిది.

**తురిమెర్ల నాగేశ్వరరావు, పొదలకూరు.**

# ముష్టి కోసం దేబిరించాలా?

కేరళ వరద బాధితులకు ఆర్థిక సాయం విషయంలో ఎవరికితోచిన పోస్టులు వాళ్ళు సోషల్ మీడియాలో పెడుతూ ప్రజలను పూర్తిగా తప్పుదోవ పట్టిస్తున్నారు. కేరళకు సౌదీ రాజు 700కోట్లు విరాళంగా ప్రకటించాడని, మన ప్రధాని కేవలం 500 కోట్లు మాత్రమే ప్రకటించాడని, మోడీకంటే సౌదీ రాజే మేలంటూ పోస్టింగ్‌లు పెట్టారు. అతి ఉత్సాహవంతులు సౌదీరాజుల ఫోటోలతో ఫ్లెక్సీలు వేసి కృతజ్ఞతలు కూడా తెలుపు కున్నారు. తీరా చూస్తే వారి విరాళాలన్నీ బోగస్. కేరళ వరద బాధితు లను ఆదుకోవడానికి కేంద్రం అన్ని రకాలుగా ప్రయత్నాలు చేసింది. కేవలం డబ్బులు నేరుగా ఇవ్వడమే సాయం కాదు. కేరళ రాష్ట్రం తిరిగి కోలుకోవడానికి ఏమేం చేయాలో అవన్నీ కేంద్రం చేస్తుంది. ఆర్మీ, ఆరెస్సెస్‌లు బాధితుల సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకున్నాయి. కేరళ పునర్నిర్మాణానికి ఇంకొకరి వద్ద ముష్టి ఎత్తాల్సిన అవసరం మనకు లేదు. సౌదీ రాజును పొగుడుతూ మోడీని విమర్శించే సన్నాసులు నిజాలు తెలుసుకుంటే మంచిది.

**జి.ఎస్.రావు, నెల్లూరు.**

# ఎస్.ఐలకు గెజిటెడ్ హోదా!

పోలీసుశాఖలో ఎస్.ఐలు కీలకం. పోలీస్‌స్టేషన్ ఇన్‌ఛార్జ్‌లు వారే! అమెరికాలో ఎస్.ఐ స్థాయి అధికారిని పీస్ ఆఫీసర్(శాంతి అధికారి)గా పిలుస్తుంటారు. ఎందువల్లనో ప్రభుత్వం ఎస్.ఐలకు గెజిటెడ్ హోదా ఇంకా ప్రకటించలేదు. ఇటీవల ఖజానా శాఖలో ఉపఖజానా అధికార్లకు, సమాచార శాఖలో డివిజనల్ స్థాయి అధికార్లకు గెజిటెడ్ హోదా కల్పించారు. అలాగే ఎస్.ఐలకు కూడా గెజిటెడ్ హోదా కల్పిస్తే వారి సర్వీసులో కొంత మార్పు వచ్చే అవకాశముంటుంది.

**ఆర్.ఎస్.నాథ్, నెల్లూరు.**

# ఆనం చేరిక వైసిపికే లాభం




రాష్ట్రవ్యాప్తంగా అభిమానులు, అను చరులు కలిగిన ఆనం కుటుంబ రాజకీయ ప్రతినిధి రామనారాయణరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరడం వల్ల ఆ పార్టీకే ఎంతో లాభం చేకూరుతుంది. జిల్లా వ్యాప్తంగా ఆనం కుటుంబ అభి మానులు, అనుచరులు రామనారాయణ చేరికతో వైసిపికి మద్దతుగా నిలుస్తారు. దీంతో జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో వైసిపి బలపడుతుంది. జిల్లాలో బలమైన సామాజికవర్గం రెడ్డి కులస్తులతో పాటు యస్సీ, యస్టీ, బిసి, మైనార్టీలలో ఆనం కుటుంబానికి ఎంతో పలుకుబడి వుంది. ఆయన చేరికను వైసిపిలోని కొందరు నాయకులు వ్యతిరేకించడం మంచిపద్ధతి కాదు. పార్టీ మేలు కోరే వారు అందరిని పార్టీలోకి ఆహ్వానించాలే తప్ప ఇలా అడ్డంకులు కల్పించడం సరికాదు. ఆనం రామనారాయణరెడ్డిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి ఆయన కోరుతున్న ఆత్మకూరు అసెంబ్లీ టిక్కెట్ ఆయనకు ఇచ్చి వైసిపి గెలుపుకు జగన్ మంచి కోరేవారంతా సహకరించాలని కోరుతున్నాను.

**యస్.బాబు, కావలి.**

# నాతో వచ్చేదెవరు..? నా వెంట నడిచేదెవరు...?

- బలసమీకరణకు ఆనం శ్రీకారం
- సెప్టెంబర్ 2న వైసిపి తీర్థం



***దాదాపు మూడు నెలలుగా జిల్లాలో జరుగుతున్న ఒక రాజకీయ చర్చకు సెప్టెంబర్ 2వ తేదీన తెరపడబోతోంది. మరో కొత్త చర్చకు ఆరోజే తెరలేవబోతోంది. ఈ మూడు నెలలుగా సాగిన చర్చ మాజీమంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలుగుదేశాన్ని వీడుతాడా? వైసిపిలో చేరుతాడా? వైసిపిలో చేరితే ఎక్కడ నుండి పోటీ చేస్తాడు? అసలు జగన్ ఆయనను పార్టీలో చేర్చుకుంటాడా?***

ఇలా ఎన్నో సందేహాలు... దీనికితోడు ఆనం పార్టీ మారే విషయంలో జరిగిన జాప్యం... అనుమానాలను మరింతగా పెంచింది. వాస్తవంగా జరిగిన పరిణామాలకు జరగనివి కూడా కొన్ని తోడై ప్రచారంలోకి వచ్చాయి.

ఎట్టకేలకు వై.యస్. వర్ధంతి అయిన సెప్టెంబర్ 2వ తేదీన విశాఖపట్నంలో వై.యస్.జగన్ సమక్షంలో ఆయన వైసిపి కండువా కప్పుకోవడానికి రంగం సిద్ధమైంది.

మరి ఆనం పార్టీలో చేరుతున్నాడంటే ఆయన వెనుక బలముండాలి కదా! పార్టీ వల్ల ఆయనకు రాజకీయ ప్రయోజనం ఉంటుంది. అలాగే ఆయన వల్ల కూడా పార్టీ బలం పుంజుకుందని చూపించాలి కదా! అందుకే ఆనం తరపున బలసమీకరణకు తీవ్ర ప్రయత్నాలే జరిగాయి. ఆత్మకూరు నియోజకవర్గంలో ఆనంకు సొంత అనుచర బలం బాగానే వుంది. అయితే 2014 ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసి వదిలేసాడు. ఎలక్షన్‌ను పట్టించుకోలేదు. దీంతో ఆయన అనుచరులైన వాళ్ళు ఎక్కువశాతం మంది వైసిపిలోకి, కొద్ది శాతం మంది టీడీపీలోకి వెళ్ళిపోయారు. వైసిపిలో చేరినవాళ్లు రేపైనా, అభ్యర్థి ఎవరైనా వైసిపికే మద్దతు పలుకుతారు. కాకపోతే ఆనం పార్టీలో చేరాడుకాబట్టి గౌతంరెడ్డికి బదులు ఆనం రామనారాయణరెడ్డి వద్ద ఎక్కువుగా కనిపిస్తుంటారు. ఆత్మకూరులో గతంలో గౌతంకి పనిచేసిన వాళ్లొచ్చి ఇప్పుడు ఆనం పంచన చేరడం వల్ల పెద్దగా లాభం లేదు. ఆత్మకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నుండి ఎంత మంది లీడర్‌లను, ఎంత కేడర్‌ను వైసిపిలోకి తీసుకురాగలడనే దానిపైనే చర్చ నడుస్తోంది. ఆత్మకూరు నియోజకవర్గంలో ఆనంకు బలమైన మద్దతుదారులుగా వున్న వాళ్ళలో బొల్లినేని కుటుంబం ఒకటి! డీసీసీబీ ఛైర్మెన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి మరొకడు. బొల్లినేని కృష్ణయ్యను ఇప్పటికే టీడీపీ అభ్యర్థిగా ప్రచారంలోకి తెచ్చారు. మెట్టుకూరు ధనుంజయరెడ్డి కూడా తెలుగుదేశంలో వుండడమే కాక ఆత్మకూరు నియోజకవర్గానికి 'రెడ్డి' సామాజికవర్గం నుండి అభ్యర్థిని నిర్ణయించాల్సి వస్తే ఆయన పేరే ప్రతిపాదనలో వుంది. కాబట్టి వీళ్లిద్దరూ ఆనం వెంట వెళ్ళే అవకాశాలు లేవు. ఇక మండల స్థాయి నాయకులు ఎంతమంది వస్తారన్నది చేరేనాటికి గాని లెక్కరాదు. ప్రస్తుతానికైతే ఆయన అన్ని మండలాలలోని నాయకులను కలుస్తూ తన వెంట వైసిపిలోకి తీసుకెళ్ళే ప్రయత్నం చేస్తున్నాడు.

## ప్రజల్లో సానుకూలత...

నాయకులు వచ్చినా రాకొన్నా ఆత్మకూరు నియోజకవర్గ ప్రజల్లో ఆనం రామనారాయణరెడ్డి పట్ల సానుకూల అభిప్రాయముంది. ఆత్మకూరు నియోజకవర్గంలో ఆయన వల్లే అభివృద్ధి జరిగిందనే నమ్మకముంది. వైసిపికి ఇది కలిసొచ్చే అంశమే!

## నియోజకవర్గాలలో కొత్త ఊపు...

జిల్లా వైసిపిలో ఒకరిద్దరు నాయకులు తప్పితే ఆనం రామనారాయణరెడ్డి పార్టీలో చేరడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. సరికదా స్వాగతిస్తున్నారు కూడా! ఆనం రామనారాయణరెడ్డి చేరడంవల్ల ఆత్మకూరు నీయోజకవర్గంలోనే కాక సర్వేపల్లి, వెంకటగిరి, నెల్లూరు సిటీ, రూరల్, ఉదయగిరి నియోజకవర్గాలలో వైసిపికి ఎంతో కొంత అదనపు బలం చేకూరుతుందనడంలో అనుమానం లేదు! ఆయా నియోజకవర్గాలలో పోటీ చేయబోయే అభ్యర్థులకు ఆయన చేరడం వల్ల ఉపయోగమేగాని నష్టం లేదు.

## పోటీ ఎక్కడ?

ఆనం పార్టీలో చేరేది ఖాయం. మరి ఎక్కడ నుండి పోటీ చేస్తాడన్నదానిపై స్పష్టత రాలేదు. ఆత్మకూరు నాకే కావాలని సిటింగ్ ఎమ్మెల్యే మేకపాటి గౌతంరెడ్డి పట్టుబడితే ఆయన వెంకటగిరి నుండి పోటీ చేయాల్సి రావచ్చు. అయితే వెంకటగిరి ఆయనకు కొత్తవుతుంది. ఒకప్పుడు రాపూరు నియోజకవర్గంలోని సగం ప్రాంతం వెంకటగిరి నియోజకవర్గంలో వున్నప్పటికీ ఆ ప్రాంతంతో టచ్ పోయి ఆయనకు పదేళ్ళవుతుంది. కాబట్టి వెంకటగిరిలో నిలబడితే జీరో నుండి ఎన్నికల యుద్ధాన్ని మొదలు పెట్టాల్సి వుంటుంది. అలాకాకుండా ఆత్మకూరు ఇస్తే బాగా అలవాటైన ప్రాంతం కాబట్టి తన నియోజకవర్గంతో పాటు తమకు పట్టున్న మిగిలిన నియోజకవర్గాలపై కూడా కొంత దృష్టి పెట్టే అవకాశముంటుంది.

## అసెంబ్లీ కాకుంటే లోక్‌సభ!

ఆనం రామనారాయణరెడ్డిని అసెంబ్లీ కోణంలో కంటే లోక్‌సభ కోణంలో చూస్తే బెస్ట్ ఆప్షన్ కాగలడు. ఆదాల ప్రభాకర్ రెడ్డి టీడీపీని వీడి వైసిపిలోకి వస్తే ఆదాలే లోక్‌సభకు బెటర్ క్యాండిడేట్! ఆదాల తెలుగుదేశంలోనే ఉండి లోక్‌సభకు పోటీ చేస్తే ఆయనకు వైసిపి నుండి ధీటైన అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి కాగలడు! అంతేగాని గతంలో లాగే ఈసారి ఆదాలకు మేకపాటి రాజమోహన్‌రెడ్డే ప్రత్యర్థి అయితే లోక్‌సభే కాదు, లోక్‌సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో కూడా 'నువ్వా-నేనా' అనే రీతిలో పోటీ నడవడం ఖాయం. రాజకీయంగా ఆయనను ఏ కోణంలో వాడుకుంటే మంచిది అన్నదానిపై వైసిపి అధిష్టానం లోతుగా విశ్లేషణ చేయాల్సివుంది.

# జిల్లా వైకాపా గాడిన పడేనా?

రాష్ట్రంలోనే వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీకి కంచుకోటగా పేరున్న జిల్లా నెల్లూరు. ప్రతిపక్ష వైసిపి కంటే అధికార తెలుగుదేశంపార్టీయే ఇక్కడ రేస్‌లో వెనుకబడి వుంది. ఆ పార్టీకి 2014 ఎన్నికల్లో తాము గెలుచుకున్న మూడు అసెంబ్లీ స్థానాలతో పాటు వైసిపి నుండి జంప్ చేసిన ఎమ్మెల్యే స్థానంలో కూడా సిట్టింగ్ ఎమ్మెల్యేలపై మరియు ప్రభుత్వంపై వ్యతిరేకత కనపడుతోంది. ఒకట్రెండు చోట్ల తప్పితే నెల్లూరు పార్లమెంటుతో పాటు మిగిలిన అసెంబ్లీ నియోజకవర్గాలకు కూడా అభ్యర్థుల ఎంపికపై ఆ పార్టీ నానా తంటాలు పడుతోంది. తెలుగుదేశంకు ఇలాంటి సమస్యలున్నాయి కాబట్టే వైసిపి గట్టిగా వుందనుకోవచ్చు. అంతమాత్రాన వైసిపిలో సమస్యలు లేకుండా పోలేదు. నెల్లూరు పార్లమెంటుకు మాజీఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డినే అభ్యర్థిగా పెట్టాలా లేక కొత్త అభ్యర్థిని దించాలా అన్నదానిపై సస్పెన్స్ కొనసాగుతోంది. ఇప్పటికే మూడు సార్లు పోటీ చేసిన మేకపాటిపై వ్యతిరేకత వుందని, ఆయన బదులు కొత్త ముఖాన్ని తెరమీదకు తేవాలని వైసిపి కార్యకర్తలు కోరుతున్నారు. జిల్లా వైసిపిలో కావలికి అభ్యర్థి ఎంపిక కొంచెం సమస్యగా మారే అవకాశం వుంది. ఈ సీటు కోసం సిటింగ్ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డితో పాటు మాజీఎమ్మెల్యేలు వంటేరు వేణుగోపాలరెడ్డి, కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డిలు కూడా పోటీ పడుతున్నారు. ఈసారి ప్రతాప్‌కు సీటిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతిచ్చేది లేదని మిగతా ఇద్దరు భీష్మిస్తున్నారు. ఈ ముగ్గురినీ సమన్వయ పరచి అభ్యర్థిని ఎంపిక చేసే పని చాలా కష్టమే కావచ్చు. గూడూరులోనూ సీటుకు పోటీ వుంది. ఇన్‌ఛార్జ్ మేరిగ మురళీ సీటును ఆశిస్తుండగా, బత్తిన విజయకుమార్ కూడా రేసులో వున్నాడు. వీళ్ళిద్దరూ కాకుండా తెరవెనుక మరికొందరు కూడా సీటు ప్రయత్నాలలో వున్నట్లు తెలుస్తోంది. ఆత్మకూరు సీటు సిటింగ్ ఎమ్మెల్యే మేకపాటి గౌతంరెడ్డిదా లేక పార్టీలో కొత్తగా చేరనున్న ఆనం రామనారాయణరెడ్డిదా అన్నది తేలాల్సివుంటుంది. వెంకటగిరి అభ్యర్థి ఎంపిక కూడా పార్టీకి పెద్ద సమస్య కానుంది. ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తున్న జడ్పీ ఛైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డితో పాటు పార్టీలోకి కొత్తగా రానున్న ఆనం రామనారాయణరెడ్డి, నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డిల పేర్లు కూడా ఇక్కడ ప్రచారంలో వుండడం తెలిసిందే! ఈ సమస్యలు పార్టీకేమంత నష్టం కలిగించేది కాకపోయినా జిల్లాలో ఒక కమిటీని వేసి సమన్వయం కుదిర్చే బాధ్యతను వారికి అప్పగిస్తే అభ్యర్థుల ఎంపిక సులభంగానే జరిగిపోతుంది!



### అక్రమ రవాణాదారులకు, అవినీతిపరులకు

# తాత్కాలిక రిలీఫ్

## 35 రోజుల శిక్షణకు ఎస్పీ రామకృష్ణ



జిల్లా ఎస్పీగా ఛార్జి తీసుకున్న రోజు నుండి అక్రమ రవాణాదారులకు, బెట్టింగ్ బ్యాచ్‌కు, అరాచక శక్తులకు, అలాగే తన శాఖలోని అవినీతిపరులకు కంటి మీద కునుకులేకుండా చేసిన పిహెచ్‌డి రామకృష్ణ 35రోజుల శిక్షణ నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్ళాడు. హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జాతీయ పోలీసు అకాడమీలో 35రోజుల పాటు నిర్వహించే శిక్షణా కార్యక్రమాలకు దేశ వ్యాప్తంగా 110మంది ఐపిఎస్‌లను ఎంపిక చేసారు. ప్రతిఒక్క ఐపిఎస్ ఈ శిక్షణకు హాజరు కావాల్సి వుంటుంది. రామకృష్ణ ఇంతవరకు ఈ శిక్షణ తీసుకోకపోవడంతో ఆయనను ఎంపిక చేసారు. ఆయన శిక్షణ పూర్తి చేసుకుని వచ్చేవరకు ప్రకాశం జిల్లా ఎస్పీ సత్య ఏసుబాబు జిల్లా ఇన్‌ఛార్జ్ ఎస్పీగా వ్యవహరించనున్నారు.

# చిర్రెత్తిస్తున్న సెల్ నెట్‌వర్క్‌లు



పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం మనిషికి ఎంతగా ఉపయోగపడుతుందో, అంతగా నష్టం కూడా కలిగిస్తుంది. ఇది సెల్‌ఫోన్‌ల యుగం. సాయిబాబా గుడి ముందు భిక్షమెత్తుకునే వాని చేతిలో కూడా స్మార్ట్‌ఫోన్‌లున్న రోజులివి. మనిషి జీవితంలో నీళ్ళు, ఆహారం లాగే, సెల్‌ఫోన్ ఒక భాగంగా మారిపోయింది. ప్రతిఒక్కరికీ ఫోన్ ఉండడమే కాదు, కొందరికైతే రెండు, మూడేసి నెంబర్లు కూడా వుంటున్నాయి. అయితే సెల్‌ఫోన్‌లు పెరిగినట్లుగా సెల్ కంపెనీలు నెట్‌వర్క్ కెపాసిటీని పెంచలేకపోతున్నాయి. సెల్‌నెట్‌వర్క్ సమస్యలతో కాల్‌డ్రాప్స్ కావడం, ఎన్నిసార్లు ఫోన్‌చేసినా ఫోన్ కలవకపోవడం వంటివి వినియోగదారులకు చిర్రెత్తిస్తున్నాయి. ముఖ్యంగా రెండు నిముషాలు సిగ్నల్ వుంటే మరో ఐదు నిముషాలు సిగ్నల్ వుండదు. అర్జంట్ టైమ్‌లో ఫోన్‌లు చేయాలంటే సిగ్నల్ లేక వినియోగదారుడికి పిచ్చి కోపమొస్తుంటుంది. ఒకప్పుడు బిఎస్ఎన్ఎల్‌కు చెత్త నెట్‌వర్క్ అనే పేరుండేది. ఇప్పుడు ఆ జాబితాలో ఎయిర్‌టెల్, వొడా, ఐడియా నెట్‌వర్క్‌లు కూడా చేరాయి.



# అమెరికాకు సోమిరెడ్డి



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సెప్టెంబర్ 1వ తేదీ అమెరికా వెళుతున్నారు. ఆరోజు రాత్రి చెన్నై ఎయిర్‌పోర్టు నుండి ఆయన బయలుదేరనున్నారు. అమెరికాలో జరిగే తన సమీప బంధువుల వివాహానికి హాజరయ్యేందుకు ఆయన వెళ్తున్నట్లు తెలిసింది. ఇది ఆయన వ్యక్తిగత కార్యక్రమం. అయితే అక్కడ తెలుగువారిని, ప్రత్యేకించి నెల్లూరీయులను కలుసుకోనున్నారు. 7వ తేదీ తిరిగి ఆయన భారత్‌కు రానున్నారు.

# కేరళ బాధితులకు రెయిన్‌బో సాయం

- విరాళాలు సేకరించి 3.4 టన్నుల బియ్యం వితరణ



రెయిన్‌బో విద్యార్థులు సేకరించిన బియ్యం బస్తాలు

కేరళ వరదబాధితులను ఆదుకునేందుకు నెల్లూరు రూరల్ మండలంలోని రెయిన్‌బో సిబిఎస్ఇ స్కూల్, మాగుంట లేఅవుట్ రెయిన్‌బో స్కూల్ తరఫున విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది అందరూ కలిసి సేకరించిన విరాళాలతో 3.4 టన్నుల బియ్యం, దుప్పట్లు, మందులు, దుస్తులు, ఆహారపదార్థాలు, త్రాగునీరు వగైరాలను కేరళ బాధితులకు పంపారు. కావలి రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా ఈ వితరణను కేరళ ప్రజలకు అందజేశామని రెయిన్‌బో స్కూల్ డైరెక్టర్ శ్రీమతి పద్మాసుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు డా.సోమశేఖరరెడ్డి, భాస్కర్‌నాయుడు, సిబిఎస్ఇ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ రామగిరి విద్యాసాగర్, రెయిన్‌బో ప్రిన్సిపాల్ శ్రీమతి అరుణ స్వయంప్రభ, ప్రీప్రైమరీ టీమ్‌లీడర్ శ్రీమతి ఫాతిమాఖాన్, వైస్ ప్రిన్సిపాల్స్ శ్రీమతి హరితారెడ్డి, సురేఖారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యుఎన్ఆర్ చేయూత...



జేసీ వెట్రి సెల్వీకి విరాళం చెక్కును అందజేస్తున్న యుఎన్ఆర్ విద్యార్థిని విద్యార్థులు

కేరళ వరదబాధితుల కోసం నెల్లూరు నవాబు పేటలోని యుఎన్ఆర్ ఇంగ్లీష్‌మీడియం హై స్కూల్, 'మీకోసం... యుఎన్ఆర్ ఫౌండేషన్' విద్యార్థిని విద్యార్థులు విరాళాలు సేకరించి ఆ మేరకు 10,116 రూపాయల చెక్కును ఆగస్టు 25న జిల్లా జాయింట్ కలెక్టర్ కె.వెట్రిసెల్వికి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ యు.నరసారెడ్డి మాట్లాడుతూ, చిన్నతనం నుంచే విద్యార్థులకు విద్యతో పాటు, సమాజ సేవాభావం అలవరచాలన్నది తమ లక్ష్యమని అన్నారు. జాయింట్ కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ, ఆపదల్లో ఉన్న వారిని మనం ఆదుకుంటే, భవిష్యత్తులో మనకు మరొకరు చేయూతనందిస్తారన్నారు. ఇతరులకు సహాయం చేసే మంచిగుణాన్ని విద్యార్థి దశ నుంచే అందరూ అలవరచు కోవాలని అంటూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్న యుఎన్ఆర్ పాఠశాల అధినేత యు.నరసారెడ్డి, హెడ్మాస్టర్లు యు.నీహారిక, యు.నివేదితతో పాటు, పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులందరినీ జేసీ అభినందించారు.

## పతకాలు సాధించిన నెల్లూరు ఈతగాళ్ళకు

# మంత్రి సోమిరెడ్డి అభినందనలు



ఇటీవల పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఈతల పోటీలలో పతకాలు సాధించిన నెల్లూరు ఈతగాళ్ళను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సోమవారం నెల్లూరులో అభినందించారు. ఏపి అమెచ్యూర్ ఆక్వాటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరగ్గా నెల్లూరుజిల్లా అమెచ్యూర్ ఆక్వాటిక్ అసోసియేషన్ నేతృత్వంలో నెల్లూరుకు చెందిన స్విమ్మర్స్ పలు ఈవెంట్లలో పాల్గొన్నారు. మొత్తం 11ఈవెంట్లలో పోటీలు జరగ్గా పాల్గొన్న వాళ్ళు ఒక్కొక్కరు నాలుగేసి ఈవెంట్లలో విజయం సాధించారు. నెల్లూరు స్విమ్మర్స్ మొత్తం 21బంగారు పతకాలు, 9వెండి పతకాలు, 6కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి వారిని అభినందిస్తూ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రతి నియోజకవర్గానికి 2కోట్లు కేటాయించిందని, త్వరలో ముత్తుకూరులోనూ ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్‌పూల్ నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్విమ్మర్స్ అసోసియేషన్ నాయకులు మోపూరు పెంచలయ్య, సుంకర మధు, సనత్ పాల్గొన్నారు.

# మత్స్యశాఖ జెడిగా శ్రీహరి

జిల్లా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్‌గా పి.శ్రీహరి 27వ తేదీ నెల్లూరులోని తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. మొన్నటి వరకు జేడీగా పనిచేసిన సాల్మన్ రాజ్ పదవీ విరమణ చేయడంతో కృష్ణా జిల్లా గుడివాడలో మత్స్యశాఖ డి.డిగా పని చేస్తున్న శ్రీహరిని నెల్లూరు జేడీగా బదిలీ చేసారు.

# 'ఆత్మ' అధ్యక్షుడిగా కొల్లారెడ్డి

జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) అధ్యక్షుడిగా కోవూరు మండలం ఇనమడుగు గ్రామానికి చెందిన కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. 27వ తేదీ కోవూరు వ్యవసాయ శాఖ కార్యాలయంలో జరిగిన రైతుల సమావేశంలో, వ్యవసాయాధికారులు కళ్యాణి, సుధాకర్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, రమణి, దయానాల సమక్షంలో ఆయనను ఎన్నుకోవడం జరిగింది.

# మహిళా వైద్య ఉద్యోగుల కార్యవర్గం

వైద్య ఆరోగ్య శాఖ మహిళా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలిగా టి.సౌందర్యను, అలాగే ప్రధానకార్యదర్శిగా ఆర్.ఇందిరను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 26వ తేదీ నెల్లూరు కలెక్టరేట్‌లోని రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు బికెవిఎస్ జయలక్ష్మి, హంస, ఇందిరల ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చొప్పా రవీంద్రబాబు, ఏపిజెఏసి, అమరావతి జిల్లా ప్రధానకార్యదర్శి చేజర్ల సుధాకర్ రావులు కూడా హాజరయ్యారు.

# యోగా మాస్టర్‌కు గిన్నీస్ బుక్‌లో స్థానం

నెల్లూరుకు చెందిన ప్రముఖ యోగా మాస్టర్ ఎంవీ ప్రసన్నకుమార్ గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లో స్థానం సంపాదించాడు. చెన్నైలోని ఎలివోట్స్ బీచ్‌లో యోగా ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రసన్నకుమార్ ప్రదర్శించిన యోగా విన్యాసాలను తిలకించిన గిన్నీస్ బుక్ నిర్వాహకులు గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లో స్థానం కల్పించారు. ఈ సందర్భంగా ప్రసన్నకుమార్‌ను వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

## నెల్లూరు కబుర్లు



# దారి తప్పిన సమ్మె

తమకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్న జి.ఓ. 279ను రద్దు చేయాలంటూ నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన సమ్మె ఇంతవరకు ఆగలేదు, సరికదా రోజురోజుకు సమ్మె తీవ్రత పెరుగుతోంది. కార్మికుల సమ్మెతో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ర్యాంకు మాటేమోగాని పారిశుద్ధ్య అధ్వాన్నపు నగరాలలో నెల్లూరుకు టాప్‌ర్యాంకు వచ్చేటట్లుంది. పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తేనే నెల్లూరు నగరంలో పారిశుద్ధ్యం అంతంతమాత్రంగా ఏడుస్తుంది. అలాంటిదిప్పుడు 1100 మంది కార్మికులు సమ్మెలో వున్నారు. శాశ్వత సిబ్బందితో పాటు 500 మంది తాత్కాలిక సిబ్బందిని పెట్టినా పూర్తిస్థాయిలో చెత్తను ఎత్తలేకపోతున్నారు. ప్రధాన రహదారుల్లో తప్పితే లోపల ప్రాంతాలలో చెత్తసేకరణ జరగడం లేదు. సమ్మెలో వున్న కార్మికులు వీధుల్లో చెత్తను తెచ్చి ప్రధానరోడ్లపై పోస్తూ తమ నిరసనను ఇంకొంచెం తీవ్రం చేస్తున్నారు. సమ్మె విరమిస్తేగాని నెల్లూరుకు పట్టిన చెత్త వదిలేటట్లులేదు.

## ఇదేం సంస్కారం...



చెత్తను రోడ్డుపై పోస్తున్న నిరసనకారులు

పారిశుద్ధ్య కార్మికులు చాలా సన్నవేతన జీవులు. రెక్కాడితే గాని డొక్కాడని జీవితాలు. వారి చేస్తున్న సమ్మెకు అర్థముంది. వారి సమస్యలు పరిష్కరించాల్సివుంది. అయితే, అంతమాత్రాన చేస్తున్న సమ్మెను అడ్డదారులు పట్టించి, అది జన జీవనానికి ఇబ్బంది కలిగించే విధంగా మార్చడం పద్ధతికాదు. ఇది స్వయంగా కార్మికులు చేసి వుండకపోవచ్చు. వారిని ప్రోత్సహిస్తున్న నాయకుల పనై వుండొచ్చు. సమ్మెలో భాగంగా వాళ్ళు పారిశుద్ధ్య కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. చెత్తను తొలగించడం లేదు. అంత వరకు సబబే! కానీ, వీధుల్లో వున్న చెత్తను మరీ ఏరుకుని ఎత్తుకొచ్చి... ప్రధాన రోడ్లపై పోయడమేంటి? దీనివల్ల ఇబ్బంది పడుతుంది ఎవరు? ఆ రోడ్లమీద వెళ్ళే వేలాది వాహనదారులు, నడిచిపోయే సామాన్య ప్రజలే కదా! రోడ్డు మీద చెత్త చెదారం అంతా వేయడం వల్ల దానినుండి వచ్చే దుమ్ముతో ద్విచక్రవాహనదారులు నానా ఇబ్బందులు పడ్డారు. మొదలే సందులు, గొందుల్లో భూగర్భ డ్రైనేజీ పనుల వల్ల రోడ్లన్నీ దుమ్ముమయమైవుంటే... ఇది చాలదన్నట్లు ప్రధాన రోడ్లను కూడా చెత్తమయం చేసి అందరికీ ఇబ్బంది కలిగించారు. దీనివల్ల పారిశుద్ధ్య కార్మికుల సమ్మెపై సానుకూలత రావాల్సింది పోయి, ప్రజల్లో వ్యతిరేకత వచ్చే అవకాశముంది. సమ్మె చేస్తున్న వాళ్ళు ఇబ్బంది పెట్టాల్సింది ప్రజల్ని కాదు, వారి సమస్యలను పరిష్కరించడంలో తాత్సారం చేస్తున్న పాలకులను, అధికారులను. వీళ్ళు చేయాల్సింది రోడ్లమీద చెత్తవేయడం కాదు, అదే చెత్తను తీసుకెళ్ళి మున్సిపల్ మంత్రి ఇంటి ముందో, మేయర్ ఇంటి ముందో, కమిషనర్ బంగ్లా వద్దో పోయాలి. తమ సమ్మె వల్ల వచ్చే ఇబ్బందేంటో వాళ్ళకు ప్రత్యక్షంగా చూపిస్తే కొంతన్నా ఫలితముంటుంది!

# ఫ్రెండ్స్ వాకర్స్ గుడ్డ సంచులు



ప్లాస్టిక్ వాడకాన్ని మానుకుందాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం అని నినదిస్తూ నెల్లూరులోని ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నలుబోలు బలరామయ్యనాయుడు అధ్యక్షత్వంలో వాకర్స్ మిత్రులందరికీ సుమారు 600 గుడ్డ సంచుల్ని ఉచితంగా పంపిణీ చేశారు. దాతలు నలుబోలు బలరామయ్య నాయుడు, వల్లూరు బాలయ్యనాయుడు, మురళీకృష్ణ-70 అధినేత హజరత్‌బాబు, హైటెక్ ఫార్మా (బృందావనం) అధినేత ఎన్‌వి రమణారెడ్డి, ఆర్ఆర్ ఫ్యాన్సీ అండ్ జనరల్ స్టోర్స్ (వేదాయపాళెం) అధినేత బి. సత్యనారాయణరెడ్డిల వదాన్యతతో ఈ కార్యక్రమం నిర్వహించారు. వాకర్స్ మాజీగవర్నర్ బి.మనోహర్‌రెడ్డి, కార్యదర్శి వినుకొండ వెంకటేశ్వర్లు, కోశాధికారి కొండూరు సుబ్బారావు, కార్యవర్గసభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్లాస్టిక్ సంచులు, ఫ్లెక్సీలు, ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ వగైరాలను వాడడంవల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని వక్తలు పేర్కొన్నారు. అనంతరం దాతలందరినీ ఫ్రెండ్స్ వాకర్స్ తరఫున సత్కరించారు.

# సేవా భావమే.. సాయి మార్గం



జ్ఞాపికనందుకుంటున్న మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



సత్కారాన్నందుకుంటున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు

సాయి ఆలయాలు కేవలం ఆధ్యాత్మికత్వానికే కాక, సమాజంలో సేవాభావానికి కూడా నిలయాలుగా భాసిల్లుతున్నాయని, ఈ మందిరాలు మరిన్ని నిర్మితమై హైందవ ధర్మం నలుదిశలా విస్తరించాలని హిందూ దేవాలయాల ప్రతిష్టాపన పీఠాధిపతి కమలానందభారతిస్వామి ఆకాంక్షించారు. శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకుని నెల్లూరు బాలాజీనగర్ శివారుల్లోని పద్మావతి నగర్‌లో ఉన్న సాయిదర్బార్ అద్దాలమందిరం వద్ద మందిరం ట్రస్టీ మధుసూదనసాయి ఆధ్వర్యంలో సాయిమాత నిత్యాన్నదాన ప్రసాదాలయ నిర్మాణానికి ఆగస్టు 26న శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కమలానందభారతిస్వామిజీ మాట్లాడుతూ, సమాజానికి సేవచేయాలనే ఆలోచన ఎంతో ఉత్తమమైనదన్నారు. ఆ ఆలోచనను కార్యాచరణలో పెట్టడం అభినందనీయమన్నారు. దేశవ్యాప్తంగా ఆపన్నులకు సేవలందించడంలో నెల్లూరీయులు ముందంజలో ఉంటారన్నారు. విద్యావ్యాప్తికి దశాబ్దాల క్రితమే నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి, దొడ్ల సుబ్బారెడ్డి, వెంకటగిరి రాజాలతో పాటు ఎంతోమంది వదాన్యులు కృషి చేశారన్నారు. మరెంతో మంది దాతలు పూర్వంలో కాశీరామేశ్వరయాత్రలు చేసే బాటసారులకు ఆకలిదప్పికలు తీర్చడం కోసం అన్నసత్రాలను ఏర్పాటు చేశారన్నారు. ప్రముఖ దాతలు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ఆల్తూరు ఆదినారాయణరెడ్డి వంటివారు ధార్మిక, సామాజిక సేవల్లో తమ జీవితాలను ధన్యం చేసుకుంటున్నారన్నారు.

### వేడుకగా శంకుస్థాపన...

ఓం సాయి..శ్రీసాయి..జయజయ సాయి నామస్మరణల మధ్య, భక్తుల కోలాటాలు, భజనల మధ్య, మంగళవాయిద్యాల సందడితో ఎంతో కోలాహలంగా అన్నప్రసాదాలయానికి శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా సాయినాథుని వెండి పాదుకలను వెండిపల్లకీసేవతో తీసుకువచ్చి విశేషపూజలు నిర్వహించారు.

### 10 లక్షలు విరాళం ఇచ్చిన వేమిరెడ్డి...

సాయిమాత అన్నప్రసాదాల నిలయానికి, ఆలయ అభివృద్ధికి ప్రముఖదాత, రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి ఈ సందర్భంగా 10 లక్షల రూపాయలను విరాళంగా అందించారు. తాను తొలిసారిగా సాయిదర్బార్ అద్దాలమందిరానికి వచ్చి ఇలాంటి పవిత్రమైన కార్యక్రమంలో పాల్గొనడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. సెప్టెంబర్ 22, 23 తేదీల్లో నెల్లూరుకు షిరిడీ సాయినాథుని పాదుకలు రానున్నాయని, వీటిని కనుపర్తిపాడులోని విపిఆర్ కన్వెన్షన్‌సెంటర్‌లో భక్తుల దర్శనార్థం ఉంచుతామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

### ఆల్తూరు విరాళం 5 లక్షలు...

శ్రీ సాయిమాత అన్నప్రసాద నిలయానికి శ్రీశైలం దేవస్థాన ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మెన్ ఆల్తూరు ఆదినారాయణరెడ్డి 5లక్షల రూపాయలు విరాళంగా ప్రకటించారు. అనంతరం మందిర మేనేజింగ్ ట్రస్టీ మధుసూదనసాయి ఆధ్వర్యంలో మంత్రి సోమిరెడ్డిని, వేమిరెడ్డి దంపతులను, అతిథులందరినీ ఘనంగా సత్కరించారు. శ్రీ సాయితత్వ ప్రచారకుడు సాయిదాసు(శ్రీశైలం), నెల్లూరు మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి, నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్, నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు సురేంద్రరెడ్డి, కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వర ప్రసాద్, కర్తం ప్రతాప్‌రెడ్డి, ఎంపి ఆంజనేయులు పాల్గొన్నారు.



మంత్రి మహాదేవ్ జంకర్ చేతుల మీదుగా అవార్డునందుకుంటున్న రవీంద్ర సన్నారెడ్డి

# రవి సన్నారెడ్డికి ప్రతిష్టాత్మక అవార్డ్

అంతర్జాతీయ మౌలిక సదుపాయాలతో దేశంలోనే అత్యున్నత పారిశ్రామిక నగరంగా అభివృద్ధి చెందుతున్న శ్రీసిటీకి రెండు ప్రతిష్టాత్మక అవార్డులు లభించాయి. అగస్టు 27వ తేదీ ముంబైలోని సహారా హోటల్‌లో నిర్వహించిన 'ఐడియాస్ ఫెస్ట్ -2018' కార్యక్రమంలో ఇన్స్పిరేషనల్ లీడర్ - 2018 అవార్డును శ్రీసిటీ ఎం.డి రవీంద్ర సన్నారెడ్డికి మహారాష్ట్ర పాడి పశు సంవర్ధక శాఖ మంత్రి మహాదేవ్ జంకర్ ప్రదానం చేసారు. అలాగే శ్రీసిటీకి ప్రదానం చేసిన 'ఐకానిక్ బ్రాండ్ రైజింగ్ స్టార్-2018' అవార్డును కూడా రవీంద్ర సన్నారెడ్డి మంత్రి చేతులమీదుగా అందుకోవడం జరిగింది. ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థ 'వరల్డ్ కన్సల్టింగ్ అండ్ రీసెర్చ్ కార్పొరేషన్' ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పెట్టుబడుల సేకరణలో నాయకత్వశైలి, ఉత్సాహం, వైవిధ్యమైన వ్యాపార సృజనాత్మకత, వ్యక్తిగత మరియు వృత్తిపరమైన సమగ్రత, విశేషమైన గ్రూప్ నిర్వహణ సామర్థ్యం కొలమానంగా రవీంద్ర సన్నారెడ్డికి ఇన్స్పిరేషనల్ లీడర్ అవార్డును అందజేయగా, అత్యుత్తమ ప్రమాణాలు, విలువైన కస్టమర్లు, విశ్వసనీయత ప్రామాణికంగా శ్రీసిటీని 'ఐకానిక్ బ్రాండ్ రైజింగ్ స్టార్' అవార్డుకు ఎంపిక చేశారు.

# నెల్లూరు ఆర్డీఓగా చిన్నికృష్ణ

నెల్లూరు ఆర్డీఓగా చిన్నికృష్ణను నియమించారు. చిన్నికృష్ణ గతంలో పశ్చిమగోదావరి జిల్లాలో తహశీల్దార్‌గా పనిచేశాడు. అక్కడనుండి పదోన్నతిపై శ్రీకాకుళం జిల్లాకు డిప్యూటీ కలెక్టర్‌గా వెళ్లాడు. కొంతకాలం క్రితం అక్కడనుండి బదిలీయై వెయిటింగ్‌లో వున్నాడు. ప్రస్తుత బదిలీలలో ఆయనను నెల్లూరు ఆర్డీఓగా పంపారు. ఇక్కడ ఆర్డీఓగా వున్న హరితకు ఇంకా పోస్టింగ్ కేటాయించలేదు. హరిత మూడేళ్ళ పాటు జిల్లాలో డ్వామా పి.డి.గా, ఇన్‌ఛార్జ్ ఆర్డీఓగా, తర్వాత పూర్తిస్థాయి ఆర్డీఓగా బాధ్యతలు నిర్వహించి సమర్ధురాలైన అధికారిణిగా పేరు తెచ్చుకున్నారు.

అధునాతన గృహోపకరణాలకు చిరునామా
అమ్మ ఫర్నిచర్ మాల్
మినీబైపాస్‌రోడ్, నెల్లూరు.
Latest & New Models
ప్రతి కొనుగోలు పై డిస్కౌంట్ కలదు

# యాంకర్ కళాశాలగా ఎన్‌బికెఆర్



**- డైరెక్టర్ డా. వి. విజయకుమార్‌రెడ్డి**

కేంద్రప్రభుత్వం స్టార్టప్ ఇండియా యాత్ర పేరుతో రూపొందించిన కార్యక్రమంలో భాగంగా, ప్రముఖ విద్యాసంస్థల్లో విద్యార్థులను చైతన్యపరచి యువపారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు జిల్లాలో తమ కళాశాలను యాంకర్ కళాశాలగా గుర్తించిందని విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టి ఇంజనీరింగ్ కళాశాల సంచాలకులు డా. వి.విజయకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆగస్టు 27న ఎన్‌బికెఆర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి, వారిలో ఉత్సాహవంతులైన విద్యార్థులను ఎంపికచేసుకుని, వారిని విశాఖపట్నంలో జరిగే కార్యక్రమానికి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించడానికి విచ్చేసిన కేంద్రప్రభుత్వ బృందం ప్రతినిధి, సింగెక్స్ ప్రాజెక్ట్ మేనేజర్ అమిత్‌శర్మ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఎంతో ఉత్సాహంతో సుమారు 250 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డా.నందకుమార్, డా.శ్రీహరిరెడ్డి, డా.కిషంధర్ తదితరులు పాల్గొన్నారు. వీరి ద్వారా మరో 25మంది అధ్యాపకులకు తగు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదిశంకర, నారాయణ, ఎన్‌బికెఆర్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆనం జయకుమార్ జన్మదిన వేడుకలు

టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆనం జయకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఈనెల 25న నెల్లూరు నగరం, సుజాతమ్మ కాలనీలోని ఆయన స్వగృహంలో అభిమానులు, కార్యకర్తల మధ్య వేడుకగా జరిగాయి. బుజబుజనెల్లూరుకు చెందిన పెంచలయ్య యాదవ్ ఆధ్వర్యంలో దాదాపు 110 మంది రక్తదానం చేశారు. ఈ శిబిరాన్ని విజయ డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. అనంతరం భారీ కేకును ఆనం జయకుమార్‌రెడ్డి కట్ చేశారు. ఈ సందర్భంగా గీతామయి వృద్ధుల ఆశ్రమంలో యూసఫ్ ఖాన్ ఆద్వర్యంలో అన్నదానం చేశారు. ప్రభుత్వాసుపత్రిలోని మెటర్నటీ వార్డులో చిన్నా ఆధ్వర్యంలో రొట్టెలు, పండ్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విజయకుమార్, భాస్కర్, ప్రసాద్ చౌదరి, శ్రీనివాసులురెడ్డి, మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ వైభవం...!



స్వర్గీయ జక్కా రాధాకృష్ణారెడ్డి - సుజాతమ్మల మనుమడు, ఏనుగ మురళీమోహన్‌రెడ్డి - కల్పనల కుమారుడు **రోహన్ - లౌఖ్య** (నెల్లూరు వాస్తవ్యులు వాకాటి సనత్‌కుమార్‌రెడ్డి - ప్రతిమల కుమార్తె)ల పెళ్లి ఆగస్టు 19వ తేదీ నెల్లూరులోని విపిఆర్ కన్వెన్షన్ సెంటర్ నందు జరిగింది. నవ దంపతులకు 'లాయర్' శుభాశీస్సులు



నెల్లూరు వాస్తవ్యులు పాలెపు శివప్రసాద్‌రెడ్డి - సుప్రజల కుమార్తె **సాయి శ్రీజ - మదన్ సాయిరెడ్డి** (మనుబోలు మండలం కాగితాలపూరు వాస్తవ్యులు అడపాల శ్రీనివాసులురెడ్డి - హిమశైలజల కుమారుడు)ల వివాహం ఆగస్టు 26వ తేదీ నెల్లూరులోని కస్తూరిదేవి గార్డెన్స్ నందు జరిగింది. కొత్త జంటకు 'లాయర్' శుభాకాంక్షలు.



విశ్వభారతి అంధుల పాఠశాల వ్యవస్థాపకురాలు పోరెడ్డి రోశమ్మ మునిమనుమరాలు, ఇండ్లూరు రమణారెడ్డి - దీపకళల కుమార్తె **ఆశ్రీజ - సాయి గణేష్‌రెడ్డి** (సంగం మండలం దువ్వూరు వాస్తవ్యులు కలవకూరు శ్రీనివాసులురెడ్డి - శ్రీఅమ్మణ్ణిల కుమారుడు)ల కల్యాణం ఆగస్టు 19వ తేదీ నెల్లూరులోని కస్తూరిదేవి గార్డెన్స్ నందు జరిగింది. వధూవరులకు 'లాయర్' శుభాశీస్సులు.



సీనియర్ పాత్రికేయులు షేక్ ఫయాజ్ బాషా - రజియాసుల్తానాల కుమార్తె **ఫాతిముల్ హాజిర - షేక్ రఫి అహమద్** (నెల్లూరు జెండావీధి వాస్తవ్యులు షేక్ ఉస్మాన్ కుమారుడు)ల నిఖా ఆగస్టు 13వ తేదీ ఉదయగిరిలోని వధువు స్వగృహము నందు జరిగింది. నూతన వధూవరులకు 'లాయర్' శుభాభినందనలు.

# గూడూరు డివిజన్ వార్తలు

## విద్యార్థులకు రోటరీ స్కాలర్‌షిప్‌లు

గూడూరు పట్టణంలోని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దొడ్ల రుక్మిణమ్మ రోటరీ స్కాలర్‌షిప్‌ను ఆగస్టు 27న పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ కె.మునిగిరీష్ పాల్గొని మాట్లాడుతూ విద్యతోనే ఉన్నత శిఖరాలు చేరవచ్చునని, విద్యార్థులకు దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతియేడాది టెక్నికల్ కోర్సు చదివే ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఆర్థికసాయం చేస్తున్నామని, బాగా చదువుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు దశరథరామిరెడ్డి, జానకిరామిరెడ్డి, రామకృష్ణ స్వరూప్, మునిరాజా, కృష్ణయ్య, జి.జి.నాయుడు, రఘురామిరెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థికి ఉపకార వేతనం అందిస్తున్న రోటరీ ప్రతినిధులు కె.మునిగిరీష్, దశరథరామిరెడ్డి, జానకిరామిరెడ్డి

## 8న జాతీయ లోక్‌అదాలత్



సమావేశమైన న్యాయమూర్తులు, పోలీసు అధికారులు

జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేసి, ఎక్కువ కేసులు పరిష్కారం చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి సుధా తెలిపారు. గూడూరు కోర్టులో న్యాయవాదులు, పోలీసులతో సమావేశాన్ని 7వ అదనపు జిల్లా కోర్టు ప్రాంగణంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి సుధా మాట్లాడుతూ సెప్టెంబర్ 8వ తేదీ నిర్వహించే లోక్‌అదాలత్‌లో వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కక్షిదారుల్లో అవగాహన కల్పించి రాజీమార్గమే ఉత్తమమైనదని తెలియజేయాలని సూచించారు. పోలీసు శాఖ, న్యాయశాఖ కేసులు రాజీ చేయడంలో ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు సీతారామకృష్ణరావు, లావణ్య, జయలక్ష్మి, డిఎస్పీ రాంబాబు, లోక్‌అదాలత్ సభ్యులు అరవ పార్వతయ్య, న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

## అడివయ్యపై దాడి అమానుషం

### - దళిత, గిరిజనుల ధర్నా

గిరిజనుడు అడివయ్యపై దాడి చేసిన ఎంపిపి తనయుడు నాగరాజును వెంటనే అరెస్ట్ చేయాలంటూ దళిత, గిరిజన ఐక్యవేదిక నాయకులు ఆగస్టు 27వ తేదీ పట్టణంలో ర్యాలీ నిర్వహించి, సబ్‌కలెక్టర్ కార్యాలయ ప్రాంతంలో రిలే దీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అడివయ్యతో వెట్టిచాకిరి చేయించి, దాడి చేయడం దారుణమని, దాడి చేసి రోజులు గడుస్తున్నా దాడికి కారణం అయినవారిని ఇంత వరకు అరెస్టు చేయకపోవడం అన్యాయమని తెలిపారు. అనంతరం ఆర్డీవో అరుణ్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత, గిరిజన ఐక్యవేదిక నాయకులు పెంచలయ్య, అరవ పార్వతయ్య, మందా కృష్ణయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న దళిత, గిరిజన ఐక్యవేదిక నాయకులు

## వృద్ధులకు లయన్స్ భోజనం



మదర్ థెరిస్సా జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని గూడూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల శ్రీ సాయిరాం చారిటీస్ వారు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు స్థానిక వికె షోరూమ్ వారి సహకారంతో భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రామ్మోహన్, పిఆర్‌ఓ కడివేటి చంద్రశేఖర్, షేక్ రియాజ్ అహ్మద్, మురళిరెడ్డి, చెంచురామయ్య, రమణయ్య పాల్గొన్నారు.

## క్రికెట్ టీషర్ట్స్ విడుదల



సెప్టెంబర్ 5వ తేది ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా, సెప్టెంబర్ 2-3 తేదీల్లో జరిగే టీచర్స్ క్రికెట్ పోటీలను పురస్కరించుకుని ఇటీవల గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ టీషర్ట్స్ విడుదల చేశారు. పాశం స్పోర్ట్స్ ఫౌండేషన్, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం స్థానిక అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో జరిగింది. చేవూరు విజయమోహన్‌రెడ్డి, రాంమోహన్, కడివేటి చంద్రశేఖర్, జి.చంద్రశేఖర్, రవిచంద్ర, గూడూరు సిఐ అక్కేశ్వరరావు, షేక్ రియాజ్ అహ్మద్, చెంచురామయ్య, ఎంఇఓ కరిముల్లా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వాణిశ్రీని వివేకా గ్యాంగ్ నుండి కాపాడిన సోమిరెడ్డి

శీను గల్పిక

దాదాపు 40ఏళ్ళ క్రితం... అపర చాణక్య సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జీన్స్‌ఫ్యాంట్ టీషర్ట్ వేసి, కాళ్ళకు బూట్లు తగిలించి బుల్లెట్ బైక్ స్టార్ట్ చేసాడు. రేయ్, ఎక్కడికిరా సోగ్గాడిలా బయలు దేరావ్ అనే కేక వినిపించింది. సోమిరెడ్డి భయంతో అటువైపు చూసాడు. ఆయన తండ్రి సోమిరెడ్డి రాజగోపాలరెడ్డి అక్కడ వున్నాడు. చంద్రమోహన్‌రెడ్డి బుల్లెట్ దిగి చేతులు కట్టుకుని... నాన్నగారు కాలేజీకి వెళ్తున్నాను అని చెప్పాడు. వెంటనే ఆయన ఆదివారం పూట నీకు చదువు చెప్పే ఆ సన్నాసెవడ్రా... నువ్వు కాలేజీ ఉన్న రోజుల్లోనే సక్రమంగా పోవు, ఆదివారం కాలేజీకి అని బయలు దేరావంటే ఏంటో కథ వుందే అని రాజగోపాలరెడ్డి అడిగాడు. చంద్రమోహన్‌రెడ్డి మనసులో... ఈ పెద్దలున్నారే! ఎప్పటికీ మా చిన్న పిల్లల మనసులు అర్థం చేసుకోరు... అని బాధపడుతూ... ఏం లేదు నాన్నగారు. మన అక్కినేని నాగేశ్వరరావు నటించిన ప్రేమ్‌నగర్ సినిమా రిలీజ్ అయ్యిందంట... అలా కాలేజీ దాకా వెళ్ళి మా ఫ్రెండ్స్‌తో కలిసి సినిమా చూసొద్దామని అని నసుగుతూ చెప్పాడు. అందుకు రాజగోపాలరెడ్డి... సినిమాల మీదున్న శ్రద్ధ చదువు మీద చూపిస్తే ఏ కలెక్టరో, ఎస్పీవో అవుతావు అని చెప్పాడు. అప్పుడు సోమిరెడ్డి ధైర్యంగా... నాన్న మీరొక లాజిక్కు మిస్సవుతున్నారు అని అన్నాడు. ఏంటది అని రాజగోపాలరెడ్డి అడిగాడు. చదువుకుంటే కలెక్టర్, ఎస్పీలు కావొచ్చేమో, చదువుకోకుండా ఇలా సినిమాలు, షికార్లకు తిరిగితే అదే కలెక్టర్, ఎస్పీల చేత సెల్యూట్ కొట్టించుకోవచ్చు అని చెప్పాడు. చంద్రమోహన్‌రెడ్డి చెప్పిన లాజిక్‌కు రాజగోపాలరెడ్డికి తల తిరిగినంత పనైంది. ఈ లాజిక్ ఎలా సాధ్యంరా అని ఆయన అడిగాడు. రాజకీయాలకు వున్న పవర్ అదే డాడీ... భవిష్యత్‌లో మీరే చూస్తారు అంటూ బుల్లెట్ స్టార్ట్ చేసి రయ్‌న నెల్లూరులోకి వచ్చేసాడు. శ్రీనివాసమహల్ వద్ద బండి పెట్టేసి హాల్‌లోకెళ్ళి కూర్చున్నాడు. ఆయన వెంట మరో పదిమంది దాకా చైన్ బ్యాచ్ స్టూడెంట్స్ కూడా వున్నారు. సినిమా మొదలైంది. అక్కినేని నాగేశ్వరరావు, వాణిశ్రీల మధ్య ప్రేమ సన్నివేశాలు, పాటలు వస్తున్నప్పుడల్లా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మెలికలు తిరిగిపోసాగాడు. పాటల్లో వాణిశ్రీని చూస్తుంటే ఆయనకు గుండెను చెరుకు మిషన్‌లో పిండేసినట్లుగా అనిపించసాగింది. అలా సినిమా చూస్తూ... చూస్తూ... సినిమాలో అక్కినేని స్థానంలో తనను ఊహించుకుంటూ నిద్రలోకి జారుకున్నాడు.

★★★★★

అది విఆర్ కాలేజీ... ఓ ఆరుమంది విద్యార్థినులు హాఫ్‌శారీలతో, చంకలో పుస్తకాలు పట్టుకుని ముచ్చట్లాడుకుంటూ పకపక నవ్వుతూ వస్తున్నారు. ఆ ఆరుగురిలో అందాల భామ వాణిశ్రీ కూడా వుంది. కాలేజీ బయటే ఓ నలుగురు కుర్రాళ్ళున్నారు. ఆ గ్యాంగ్‌కు లీడర్ అన్నట్లుగా కళ్ళకు నల్లద్దాలు పెట్టి, నల్ల టీషర్ట్, నల్ల జీన్స్, నల్లబూట్లు వేసుకుని నోట్లో సిగరెట్‌తో ఓ కుర్రాడున్నాడు. ఆ నలుగురిలో ఒకడు వాణిశ్రీ వద్దకు వెళ్ళి... ఏయ్ అమ్మాయ్, మా అన్న పిలుస్తున్నాడు రా అని అన్నాడు. ఎవరికి అన్న, ఎవరా అన్న అని వాణిశ్రీ అడిగింది. మా అన్నే తెలియదా...? ఈ నెల్లూరుకే అన్న, సింహపురి యువకిశోరం మా ఆనం వివేకన్న తెలియదా... ఈ కాలేజీకే కింగ్... ఆయన తలచుకుంటే ఏ అమ్మాయి అయినా పడిపోవాల్సిందే... అని అన్నాడు. అందుకు వాణిశ్రీ ఏం అందరికీ కాళ్ళు అడ్డం పెడుతుంటాడా అని వెటకారంగా అడిగింది. అందుకు ఆ కుర్రాడు... ఏ పిల్లా... అన్న పవర్ తెలియకుండా మాట్లాడుతున్నావ్, ఆయన తలచుకుంటే నిన్ను ఈ కాలేజీ నుండే పంపించేయగలడు... మర్యాదగా ఆయనకు క్షమాపణ చెప్పు... అని గర్జించాడు. అప్పుడే అక్కడ... ఏంట్రా చెప్పేది, ఎవరికిరా చెప్పేది అన్న మాటలు వినిపించాయి. వివేకా గ్యాంగ్ అటు వైపు చూసింది. బుల్లెట్ బైక్ మీద సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి... ఆ కుర్రాడిని చూడగానే వాణిశ్రీతో పాటు మిగతా అమ్మాయిలలో ఎక్కడలేని ఆనందం... ధైర్యం... చంద్రమోహన్‌రెడ్డిని చూడగానే అప్పటి దాకా సీన్‌లోకి రాని వివేకా ఎంటరయ్యాడు. చంద్రమోహన్ ఇది నా అడ్డా... ఇక్కడ నేను చేసిందే శాసనం, వేసిందే ఆసనం... ఇదొక టైప్ ఆఫ్ ర్యాగింగ్... వాళ్ళను మేమేం హింస పెట్టంలే, నువ్వెళ్ళి పని చూసుకోపో అని అన్నాడు. ఆపదలో వున్న ఆడపిల్లలను ఒంటరిగా వదిలిపోవడానికి నేనేమన్నా చేతగాని చవటననుకున్నారా.... అడవిలో పులిని అని చంద్రమోహన్‌రెడ్డి డైలాగ్ విసిరాడు. అందుకు వివేకా... ఒంటిమీద గట్టిగా ఒకటిన్నర కేజీ కండ, రెండున్నర కేజీల ఎముకలు లేవు... ఏం చూసుకుని నీకు ధైర్యం అని అన్నాడు. అప్పుడు సోమిరెడ్డి... వివేకా చూడాల్సింది కండ బరువును కాదు, గుండె ధైర్యాన్ని, నా గురించి అడవిలో సింహాన్ని అడుగు, నీటిలో మొసలిని అడుగు, సముద్రంలో షార్క్‌ను అడుగు... చెబుతాయ్... నాకు కష్టం వస్తే భరిస్తానేమో గాని, ఈ నెల్లూరులో ఏ ఆడపిల్లకు కష్టమొచ్చినా... ఆరు కిలోమీటర్ల దూరంలో నేనున్నా అరక్షణంలో వారి ముందుంటా... అని డైలాగ్ విసిరాడు. ఇక లాభం లేదన్నా అంటూ వివేకా గ్యాంగ్‌లో ఒకడు చంద్రమోహన్‌రెడ్డిని కొట్టడానికి వేగంగా వచ్చి కొట్టబోయాడు. మెరుపు క్షణంలో సోమిరెడ్డి పిడికిలి బిగించి వాడి కడుపులో కొట్టాడు... అంతే అతను నిలువునా రోడ్డు మీదపడిపోయాడు. అదిచూసి ఇంకొకడు పెద్దబండరాయిని ఎత్తుకుని పరుగెత్తుకుంటూ వచ్చి చంద్రమోహన్‌రెడ్డి మీద విసిరాడు. తనపైకి వస్తున్న రాయిని చంద్రమోహన్‌రెడ్డి పిడికిలి బిగించి ఒక గుద్దు గుద్దాడు. అంత పెద్ద బండరాయి పిండి పిండయ్యింది. ఇలా లాభం లేదనుకుని మూడోవాడు బొడ్లో పెట్టుకుని వున్న రివాల్వర్ తీసి చంద్రమోహన్‌రెడ్డి వైపు గురిచూసి పేల్చాడు. బుల్లెట్ ఆయన వైపు దూసుకువస్తుంది. చంద్రమోహన్‌రెడ్డి చాకచక్యంగా ఆ బుల్లెట్‌ను తన పళ్ళతో పట్టేసాడు. ఆ బుల్లెట్‌ను నోట్లోనే డైవర్షన్ మార్చి... రివాల్వర్‌తో కాల్చిన కుర్రాడి వైపే ఉఫ్.. అంటూ బలంగా వూదాడు. బుల్లెట్ ఆ కుర్రాడివైపు దూసుకుపోసాగింది. ప్రాణ భయంతో ఆ కుర్రాడు పరుగులు పెట్టసాగాడు. ఈలోపు వివేకా... సారీ బ్రదర్, నువ్వు వాణిశ్రీని ప్రేమిస్తున్నావని తెలిసింది... కాని నువ్వు ఆమెతో మనసులోని మాటను చెప్పలేక పోతున్నావ్, రోజూ బైక్ మీద ఇక్కడ కాపుకాయడం, చూసి వెళ్లడం... ఏం లాభం! నీ ప్రేమను సక్సెస్ చేయాలనే ఈరోజు ఈ స్కెచ్ వేసాను. నీ ఫైటింగ్‌కు ఖచ్చితంగా వాణిశ్రీ ఫ్లాట్ అయ్యుంటుంది... అంటూ చల్లగా సోమిరెడ్డి చెవిలో చెప్పి వివేకా అక్కడనుండి కదిలాడు.

దూరంగా ఇదంతా చూస్తున్న వాణిశ్రీ అల్లరి మూకల నుండి తనను కాపాడిన చంద్రమోహన్‌రెడ్డి వైపు చూసింది. చంద్రమోహన్‌రెడ్డి కూడా ఆమె కళ్లల్లోకి చూసాడు. ఆమె చిర్నవ్వు నవ్వింది. చంద్రమోహన్ కూడా నవ్వాడు. ఆమె అరచేతిలోని రెండు వేళ్ళు చంద్రమోహన్ వైపు చూపిస్తూ తుపాకీతో కాల్చినట్లుగా కాల్చింది. చంద్రమోహన్‌రెడ్డి గుండె వద్ద చేయి అదిమి పెట్టుకుని పడిపోయాడు. ఆ పడిపోవడం పడిపోవడం 'అబ్బా' అని కేకేసాడు.

సీన్ కట్ చేస్తే.. సోమిరెడ్డి నెల్లూరులోని కస్తూర్భాకళాక్షేత్రంలో కుర్చీలోనుండి క్రింద పడివున్నాడు. సౌత్ఇండియా సినీ కల్చరల్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన తన ప్రసంగంలో 'ప్రేమ్‌నగర్' సినిమా చూసి వాణిశ్రీని ప్రేమించినట్లు చెప్పాడు. ఆ తర్వాత మంత్రి నారాయణ ప్రసంగించేటప్పుడు స్టేజీ మీదే 'ప్రేమ్‌నగర్' సినిమా నాటి సంగతులను గుర్తుచేసుకుంటూ నిద్రలోకి జారుకున్నాడు సోమిరెడ్డి. పైన జరిగిందంతా ఆ నిద్రలో వచ్చిన కలే అని తెలుసుకోవడానికి ఆయనకు అరగంట పట్టింది.



సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న డాక్టర్ పెళ్ళకూరు జయప్రద

## ఆదర్శప్రాయుడు.. వేదగిరి రాంబాబు

### సాహితీమిత్రుల నివాళి

ప్రముఖ కథారచయిత, సాహితీవేత్త, జర్నలిస్ట్ వేదగిరి రాంబాబు ఆదర్శప్రాయుడని, తెలుగుభాషకు, తెలుగు కథకు ఆయన చేసిన సేవలు అమూల్యమని నెల్లూరు సాహితీమిత్రులు పేర్కొన్నారు. నెల్లూరు, ఆదిత్యకళాశాలలో ఇటీవల ఏర్పాటు చేసిన వేదగిరి రాంబాబు సంతాపసభలో పలువురు వక్తలు పాల్గొని రాంబాబు మంచి కథారచయిత అని, ఎలాంటి స్వలాభాపేక్ష లేకుండా తెలుగు భాష అభివృద్ధికి ఎంతో కృషిచేశారన్నారు. మహాకవి గురజాడ శత వర్ధంతి సందర్భంగా తప్పక చదవాల్సిన వంద కథానికలు అనే పుస్తకాన్ని వెలువరించారని, పేజీ కథలు, ఈ కాలం కథలు వగైరా ఎన్నో కథలను ఆయన రచించి కథాజగత్తులో ప్రసిద్ధులయ్యారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఆదిత్య, నెల్లూరుజిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ఏ.జయప్రకాష్, పెన్నా రచయితల సంఘం అధ్యక్షుడు అవ్వారు శ్రీధర్ బాబు, ప్రముఖ రచయిత్రి డా. పెళ్ళకూరు జయప్రద, కవయిత్రులు గోవిందరాజు సుభద్రాదేవి, తోట సులోచన, కవులు ఏబి ఆనంద్, దగ్గపాటి పద్మాకర్, ఏటూరి నాగేంద్ర పాల్గొన్నారు

## నేత్రదానంతో.. అంధుల జీవితాల్లో వెలుగు

### - డాక్టర్ మంజులమ్మ

నేత్రదానంతో అంధుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించవచ్చని జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారిణి డాక్టర్ మంజులమ్మ అన్నారు. ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8వ తేది వరకు జిల్లాలో 33వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల నిర్వహిస్తున్న సందర్భంగా ఆగస్టు 27న నెల్లూరులోని కృష్ణచైతన్య డిగ్రీ కళాశాలలో నేత్రదానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజులమ్మ మాట్లాడుతూ, తాము మరణించినా మరో ఇద్దరికి కంటిచూపును ప్రసాదించే పుణ్యకార్యం నేత్రదానమని అన్నారు. నేత్రదానాన్ని ప్రతిఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. నేత్రదానంపై విద్యార్థులు తమ తల్లిదండ్రులు, బంధుమిత్రులకు అవగాహన కలిగించాలని సూచించారు. నేత్రదానాన్ని ఒక కుటుంబ సంప్రదాయంగా మార్చుకోవాలని, తద్వారా అంధుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వైస్‌ప్రిన్సిపాల్‌తో పాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న డాక్టర్ మంజులమ్మ

## వరద బాధితులకు ఎన్‌సిసి కేడెట్ల చేయూత

కేరళ వరదబాధితుల సహాయార్థం నెల్లూరు నగరంలోని కెవిఆర్ నగరపాలక ఉన్నతపాఠశాలలోని 10-ఆంధ్ర నావికా దళ యూనిట్ ఎన్‌సిసి కేడెట్లు ఇంటింటికీ తిరిగి 77వేల రూపాయలను విరాళాలుగా సేకరించి ఆ మొత్తాన్ని ఆగస్టు 28న జిల్లా కలెక్టర్ ఆర్.ముత్యాలరాజుకు అందజేశారు. ఎన్‌సిసి అధికారి గుండాల నరేంద్రబాబు ఆధ్వర్యంలో ఎన్‌సిసి కేడెట్లు నగరంలోని బివినగర్, షార్‌కాలనీ, బ్యాంక్ కాలనీ, ఎన్‌జిఓ కాలనీ, రిత్విక్ ఎన్‌క్లేవ్, గాయత్రినగర్, పోస్టల్ కాలనీ, రాజు కాంప్లెక్స్‌ల్లో ఇంటింటికి తిరిగి విరాళాలు సేకరించారు. కమాండర్ జి.ఎస్ యుగంధర్‌రెడ్డి, కెవిఆర్ హైస్కూల్ హెడ్‌మాస్టర్ విజయ్‌ప్రకాష్‌రావు, ఎన్‌సిసి అధికారి గుండాల నరేంద్రబాబు, ఎన్‌సిసి కేడెట్లు అందరూ కలెక్టర్‌ను కలసి ఆ విరాళాల మొత్తాన్ని అందజేశారు. వీరిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఏ స్టాఫ్ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ ఆర్.ముత్యాలరాజుకు విరాళాన్నందజేస్తున్న హెడ్‌మాస్టర్ విజయప్రకాష్, ఎన్‌సిసి కేడెట్లు

# కల్యాణ వైభవం...!

## సంజన - అశ్విన్



కపర్దిస్టాబోర్డ్స్ వ్యవస్థాపకులు కీర్తిశేషులు యరబాక కృష్ణారెడ్డి - కౌసల్యమ్మల మనుమరాలు యరబాక మీరారెడ్డి - ప్రసూనల కుమార్తె కుమారి **సంజన - అశ్విన్** (తిక్కవరపు శ్యాంప్రసాద్‌రెడ్డి - రాధికల కుమారుడు)ల కళ్యాణం తే.19.8.2018ది ఆదివారం చెన్నైలోని రామచంద్ర కన్వెన్షన్ సెంటర్‌లో వైభవంగా జరిగింది. వియ్యంకులిద్దరూ నెల్లూరుజిల్లాకు చెందిన ప్రముఖులే కాబట్టి పెళ్లిలో నెల్లూరీయుల సందడి బాగా కనిపించింది. వధూవరులకి 'లాయర్' శుభదీవెనలు.

## రోహిత్ - హారిక



విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ప్రారంభ రిజిస్ట్రార్‌గా, ప్రస్తుతం విపిఆర్ ఫౌండేషన్ సిఇఓగా నెల్లూరీయులకు సుపరిచితుడైన ప్రొఫెసర్ వెంబులూరు నారాయణరెడ్డి - సుధల కుమారుడు **రోహిత్,** అమెరికాలో స్థిరపడ్డ నెల్లూరీయులు పర్వతరెడ్డి కోదండరామిరెడ్డి - స్వరూపల కుమార్తె **హారిక** ఆగష్టు 26వ తేదీ ఉదయం నెల్లూరులోని విపిఆర్ వేదికపై మూడుముళ్ళ బంధంతో ఒక్కటయ్యారు. ఇటు నారాయణరెడ్డికీ, మరోవైపు అటు అమెరికాలో వుంటున్నప్పటికీ నెల్లూరీయులతో నిత్యం స్నేహ సంబంధాలు కొనసాగించే కోదండరామిరెడ్డి, ఆయన అన్న పర్వతరెడ్డి శ్రీనివాసులరెడ్డి - జ్యోతిలకు సంబంధించిన బంధుమిత్రులతో పెళ్ళి మండపం కళకళలాడింది. నవదంపతులకు 'లాయర్' శుభాశీస్సులు.

## సంజన - వరుణ్



మాజీ పార్లమెంటు సభ్యులు స్వర్గీయ బెజవాడ పాపిరెడ్డి సోదరుడు బెజవాడ శ్రీకృష్ణారెడ్డి మనుమరాలు, బెజవాడ సునీల్‌చంద్రారెడ్డి - ఉమల కుమార్తె **సంజన - వరుణ్** (హైదరాబాద్ వాస్తవ్యులు దెండి రామిరెడ్డి - అనురాధల కుమారుడు)ల పరిణయం ఆగస్టు 24వ తేదీ హైదరాబాద్‌లోని ఎన్ కన్వెన్షన్ సెంటర్ నందు జరిగింది. ఇరు కుటుంబాలకు రాజకీయ రంగంతో పాటు పారిశ్రామిక రంగంలో కూడా మంచి పరిచయాలు పలుకుబడి వుండడంతో పెద్ద సంఖ్యలో అతిథులు విచ్చేసి కొత్త దంపతులను దీవించారు. వీరిద్దరికీ 'లాయర్' శుభాభినందనలు.

# తెలుగుభాషను పరిరక్షించుకోవాలి

**- డా. చీమకుర్తి వెంకటేశ్వరరావు**



తెలుగుభాష మాధుర్యం ఎనలేనిదని, ఎంతో ప్రాచీనమైన మన మాతృభాష మృతభాష కాకుండా పరిరక్షించుకోవాలని ప్రముఖ సాహితీవేత్త, డా. చీమకుర్తి వెంకటేశ్వరరావు అన్నారు. గిడుగు రామమూర్తి పంతులు 156వ జయంతి సందర్భంగా నెల్లూరులోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఆయన మాట్లాడుతూ, తెలుగుభాషాభివృద్ధికి విద్యార్థులు కీలకపాత్ర పోషించాలన్నారు. కళాశాల కరెస్పాండెంట్ ఎన్. సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా.జి.సుబ్బారావు, కళాశాల తెలుగుసభ అధ్యక్షుడు డా.సిహెచ్ వీరాంజనేయులు, అధ్యాపకులు పిఐఎల్ మాధవరావు, జి.సతీష్‌పాల్, బి.రాజేంద్రసింగ్ పాల్గొన్నారు.



## కేరళ బాధితులకు
# వివిఎస్‌యు విద్యార్థుల సాయం

కేరళ వరద బాధితులకు తమవంతు సాయంగా నెల్లూరులోని విక్రమసింహపురి విశ్వవిద్యాలయం విద్యార్థులు నోట్‌పుస్తకాలు, పెన్‌లు, దుస్తులు, బిస్కెట్లు, బక్కెట్లు వగైరాలను జేసీ చేతుల మీదుగా కలెక్టర్ సహాయనిధికి అందించారు. వివిఎస్‌యు విద్యార్థినాయకుడు, వైఎస్ఆర్ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మదన్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిరాజ్, రాజ్‌కుమార్ యాదవ్, చిన్నారావు, శివాయాదవ్, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



వేదవ్యాస స్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో ...



కిషోర్స్ రత్నం స్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో ...

తెలుగు వ్యవహారిక భాషా ఉద్యమ సారధి గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవాన్ని ఆగస్టు నెల 29 న ఘనంగా నిర్వహించారు. నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని వేదవ్యాస స్కూల్లో తెలుగు భాష గొప్పదనాన్ని తెలియజేస్తూ నాటకాన్ని ప్రదర్శించారు. కరస్పాండెంట్ బాలాజీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. మాగుంట లేఅవుట్‌లోని కిషోర్స్ రత్నం ఫ్యూచర్ విజన్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాతృభాషా ప్రాధాన్యతపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. రత్నం విద్యాసంస్థల జనరల్ మేనేజర్ రామ్మూర్తినాయుడు, సీనియర్ మేనేజర్ రాజేష్, ప్రిన్సిపల్ సునీత, మేనేజర్ రవీంద్ర, కోఆర్డినేటర్ వసంత తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకాళహస్తి న్యూస్

# వెన్నుపోట్ల చంద్రబాబు

**- బిజెపి నేత మురళీధరన్ విమర్శ**



నాడు అధికారం కోసం మామను వెన్నుపోటు పొడిచి గద్దెనెక్కిన చంద్రబాబు నాయుడు ఇప్పుడు రాష్ట్రప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా వెన్నుపోటు పొడుస్తున్నారని, ప్రధానికి కూడా అదే పనిచేసి లబ్ధిపొందాలని అనుకుంటున్నాడంటూ బిజెపి రాష్ట్ర పరిశీలకుడు మురళీధరన్ విమర్శించారు. ఇటీవల శ్రీకాళహస్తిలో జరిగిన తిరుపతి పార్లమెంట్ బిజెపి సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలను మభ్యపెడుతున్న తీరును బిజెపి కార్యకర్తలు ప్రజలకు అవగాహన కలిగేవిధంగా వివరించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోని 25 పార్లమెంట్, 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బిజెపి పోటీ చేస్తుందని, ఎవరెన్ని కుయత్నాలు పన్నినా బిజెపి విజయం తథ్యమన్నారు. కార్యక్రమంలో శాంతారెడ్డి, సురేష్‌రెడ్డి, విల్సన్, దాసరి శ్రీనివాసులు, రవిరాజు, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యంరెడ్డి, ఆర్కాటు ముత్తు, మనోహర్‌రెడ్డి, కిషోర్, శివకుమార్ పాండు పాల్గొన్నారు.

# వైకాపాలోకి పగడాల రాజు



శ్రీకాళహస్తి బిజెపి పట్టణాధ్యక్షునిగా ఉన్న పగడాల రాజు తన పదవికి రాజీనామా చేసి ఆగస్టు 29న వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైకాపా శ్రీకాళహస్తి ఇన్‌ఛార్జి బియ్యపు మధుసూదనరెడ్డి ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్సీపి అధ్యక్షుడు డా.వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, జగనన్న బాటలో నడవాలని నిర్ణయించుకుని తాను బిజెపి నుంచి వైఎస్సార్సీపిలోకి వచ్చినట్లు పగడాల రాజు తెలిపారు. ఈ కార్యక్రమలో వైకాపా జిల్లా నాయకులు అంజూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# సీతయ్య... ఇక లేడు

(మొదటి పేజీ తరువాయి)



***ఎన్టీఆర్ సృష్టించిన రాజకీయ ప్రభంజనంలో చైతన్య రథసారధిగా నిలిచిన హరికృష్ణ, ఎన్టీఆర్ భద్రతే లక్ష్యంగా వేలాది కిలోమీటర్లు తిరుగుతూ, తానే స్టీరింగ్ పట్టుకుని చైతన్య రథాన్ని నడుపుతూ రాష్ట్రంలోని అన్నిప్రాంతాల్లో తిరిగారు. తండ్రి ఎన్టీఆర్‌ను ఎల్లవేళలా కంటికి రెప్పలా కాపాడుకునేవారు. తన తండ్రి అధిరోహించిన చైతన్యరథానికి ఎలాంటి ప్రమాదం లేకుండా అత్యద్భుతంగా నడిపారు. ఎన్టీఆర్ అధికారంలో ఉన్నా, లేక విపక్షంలోనే ఉన్నా హరికృష్ణే ఆయనకు సారధిగా ఉండేవారు. అయినా..విధి దయలేనిది. చివరికి కారు నడుపుతూనే ఆయన రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆ విషాదాన్ని తట్టుకోలేక ఆయన కుటుంబసభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు..రాజకీయ నేతలు..సినీరంగ ప్రముఖులు.. పెద్దసంఖ్యలో అభిమానులు పెద్దగా విలపించారు. ఎన్టీఆర్ తనయుడు..హరికృష్ణ మరణంతో ఎన్టీఆర్ కుటుంబం శోకసాగరమే అయింది.***

ఆగస్టు 29.. ఇదో విషాద దినం. ఎన్టీఆర్ కుటుంబసభ్యుల్లోనే కాక, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ అభిమానులను, తెలుగు దేశం పార్టీ శ్రేణులను.. అశేష ప్రజానీకాన్ని కలచివేసిన దినం. బుధవారం (ఆగస్టు 29) ఉదయం నల్గొండ జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఎన్టీఆర్ తనయుడు, మాజీ ఎంపి, ప్రముఖ నటుడు నందమూరి హరికృష్ణ(61) మృతిచెందారు. ఆయన మరణవార్త అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. నెల్లూరుజిల్లా కావలిలో జరిగే శుభకార్యానికి హాజరయ్యేందుకు మరో ఇద్దరు మిత్రులతో కలసి బుధవారం వేకువన 4.30గంటలకు హైదరాబాద్ నుంచి తన ఏపీ 28 డబ్ల్యు 2323 నంబరు కారులో హరికృష్ణ తనే కారును డ్రైవ్ చేస్తూ బయలుదేరారు. అద్దంకి-నార్కట్‌పల్లి రాష్ట్ర రహదారిలో అన్నెపర్తి వద్ద నీళ్ళబాటిల్ తీసుకునేందుకు వెనక్కి తిరిగినప్పుడు, ముందున్న మలుపును గుర్తించి తప్పించే సమయంలో అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో కారు అదుపు తప్పి పక్కనే ఉన్న డివైడర్‌ను ఢీకొట్టి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయమైన హరికృష్ణని కామినేని ఆసుపత్రికి తరలించిన కొద్దినిమిషాల్లోనే మృతిచెందారు.

**శోకసంద్రంలో కుటుంబసభ్యులు :**

ఈ ప్రమాద విషయం తెలిసినవెంటనే ఆయన కుమారులు జూ.ఎన్టీఆర్, కల్యాణ్ రామ్‌లు ఆసుపత్రి వద్దకు హుటాహుటిన చేరుకున్నారు. అప్పటికే మృతిచెందిన తండ్రి భౌతికకాయాన్ని చూసి బోరుమని విలపించారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్‌లు బయలుదేరి కామినేని ఆసుపత్రికి వచ్చారు. హరికృష్ణ సోదరి పురంధేశ్వరి, ఆమె భర్త దగ్గుబాటి వెంకటేశ్వరరావు, సోదరుడు బాలకృష్ణ తదితరులంతా వచ్చి హరికృష్ణ భౌతిక కాయాన్ని చూసి పెద్దపెట్టున విలపించారు.

**రాజకీయాల్లో కీలకపాత్ర :**

ఎన్టీఆర్ హయాంలోనూ, ఆ తర్వాత కూడా రాజకీయరంగంలో హరికృష్ణది ప్రత్యేకస్థానం. తెలుగు యువత నాయకునిగా, శాసనసభ్యునిగా, మంత్రిగా, రాజ్యసభ సభ్యునిగా, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యునిగా హరికృష్ణ సేవలు అమూల్యం. 2013లో రాష్ట్ర విభజన ప్రతిపాదనకు నిరసన వ్యక్తం చేస్తూ ఆయన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు.

**నిజ జీవితంలోనూ సీతయ్యే :**

హరికృష్ణది చిన్నతనం నుంచి విలక్షణమైన వ్యక్తిత్వం. పైకి కఠినంగా అన్పించినా మనసంతా వెన్నే. నిజజీవితంలో కూడా సీతయ్యే. మొండితనం, ముక్కుసూటి మనస్తత్వం.. ఆయన తత్వం. నిజాయితీపరుడు, మానవతావాది కూడా! ఎలాంటి భేషజం లేకుండా.. తాను నమ్మిన బాటలోనే నడిచేవారు. జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ధైర్యంగా ఎదురొడ్డి నిలిచిన సాహసి ఆయన. ప్రజలన్నా, అభిమానులన్నా ఎంతో ఇష్టం. హరికృష్ణ సినీరంగ ప్రస్థానం ఎంతో విశేషమైనది. చిన్నవయసులోనే 'శ్రీకృష్ణావతారం' చిత్రంలో బాలకృష్ణునిగా నటించిన హరికృష్ణ, ఆ తర్వాత తండ్రి ప్రోత్సాహంతో ఎన్నో సినిమాల్లో విలక్షణ పాత్రల్లో నటించారు. ఎవరి మాట వినడు సీతయ్య.. అంటూ సీతయ్య చిత్రంతో మరింతగా ప్రజాదరణ పొందారాయన. ఎన్టీఆర్ తనయునిగా... సినీ నటునిగా, రాజకీయ నాయకునిగా హరికృష్ణ జీవితప్రస్థానం ఎంతో విశిష్టమైనది. సీతయ్య లాంటి మంచి మనసున్నవారు మహా అరుదు. ఆయన మరణం..తెలుగుజాతికి తీరని లోటు.

# అమ్మకానికి ఆంధ్రా

(మొదటి పేజీ తరువాయి)

మన దగ్గర పది లక్షలే వుంది... కాని మనం పెద్ద ప్యాలెస్ కట్టుకోవాలనుకున్నాం. దానికి రెండు కోట్లు ఖర్చవుతుంది... అప్పుడు కోటి 90లక్షలు అప్పు తెచ్చి ప్యాలెస్ కట్టేసాం... అక్కడితో అయిపోయిందా. మరి ఈ కోటి 90లక్షల అప్పు మాటేమిటి. దానిపై వడ్డీ సంగతేంటి? వ్యక్తులైతే చివరకు అప్పులు కట్టలేక కట్టుకున్న ప్యాలెస్‌ను అమ్ముకోవాల్సిందే! ఇది వ్యక్తిగత విషయంలో కాబట్టి ఒక వ్యక్తి లేదా ఒక కుటుంబమే నష్టపోతుందనుకుందాం...

కానీ అప్పులు తెచ్చి అందమైన రాజధాని కడితే ఆ తర్వాత ఆ అప్పుల భారం ఎవరు మోయాలి? ఆ అప్పులపై వడ్డీ భారం ఎవరు భరించాలి. ఇది రేపు రాష్ట్ర ప్రజల ముందున్న ప్రశ్న!

చంద్రబాబు మొన్నటి వరకు బ్రాండ్ అమరావతి... బ్రాండ్ అమరావతి అంటున్నాడు. తీరా చూస్తే బాండ్ల అమరావతిని చేసాడు. ఆయనకు పట్టిన అమరావతి పిచ్చికి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచుతున్నాడు. 'అప్పు చేసి పప్పుకూడు' అనే సిద్ధాంతాన్ని ఆయన త్రికరణ శుద్ధిగా నమ్ముతున్నట్లుంది. అందుకే ఓ పక్క తన దుబారా ఏ మాత్రం తగ్గించకుండానే రాష్ట్రం అప్పులు పెంచుకుంటూ పోతున్నాడు. చంద్రబాబు సీఎం అయ్యేనాటికి రాష్ట్రం నెత్తిన వున్న అప్పు 90వేల కోట్లు! ఈ నాలుగేళ్లలో ఆయన 2లక్షల 50వేల కోట్లకు తీసుకుపోయాడు. ఇంత అప్పు తెచ్చి రాష్ట్రంలో ఏమేం చేసాడన్నది అంతుబట్టడం లేదు. అప్పు ఏమో పెరిగింది... అభివృద్ధి ఏమో అంతంతమాత్రంగా వుంది. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు, ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం నుండి యధావిధిగా నిధులొస్తున్నాయి. మరి చంద్రబాబు తెచ్చిన అప్పులను ఏం చేస్తున్నట్లు?

ఈ అప్పులు సరిపోలేదేమో అమరావతి బాండ్ల పేరుతో సరికొత్త అప్పులకు శ్రీకారం చుట్టాడు. బ్రాండ్ అమరావతిని కాస్తా బాండ్ల అమరావతిగా మార్చాడు. అమరావతి బాండ్లంటూ బాబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో గంట మోగించి మరీ అప్పుల వేట ఆరంభించాడు. బిఎస్ఇలో లిస్టింగ్ కాగానే 2వేల కోట్ల విలువగల అమరావతి బాండ్లు కొన్నారంటున్నారు. మరి ఈ 2వేల కోట్ల బాండ్లు అంత ఆసక్తిగా ఎవరు కొనుంటారన్నదానిపై కూడా అనుమానాలున్నాయి. ఎందుకంటే బాండ్లపై బాబు ఇచ్చిన ఇంట్రస్ట్ రేటు కూడా ఇంట్రస్ట్‌గానే వుంది. చంద్రబాబు బినామీలే అమరావతి బాండ్లు కొంటున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. రాష్ట్రంలో దోచుకున్న డబ్బునే తిరిగి రాజధానికి అప్పుగా ఇస్తున్నారని ప్రధాన విమర్శ!

ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతమున్న పరిస్థితుల్లో అప్పులు తెచ్చి మరీ రాజధాని అది కూడా ప్రపంచ మేటి రాజధాని నగరాన్ని కట్టాల్సిన అవసరమైతే లేదు కదా! ప్రపంచ మేటి నగరాలు లేకుండానే మిగతా రాష్ట్రాలు అభివృద్ధి చెందడం లేదా? అయినా వేల కోట్లు అప్పులు తెచ్చి ఒక నగరాన్ని నిర్మించాల్సిన అవసరంగాని, దానికయ్యే ఖర్చును గాని భరించే శక్తి రాష్ట్రానికి వుందా? చంద్రబాబు తెచ్చే ప్రతి రూపాయి అప్పు ప్రజల మీద పడుతుందా? లేక ఆయన మీద పడుతుందా? లేకుంటే ఆయన సొంత ఆస్తులేమన్నా అమ్మి అప్పులు కడతాడా? అయినా ప్రజలు తమ ఊరు, తమ జిల్లా బాగుండాలని, తాముంటున్న ప్రాంతాలలో పరిశ్రమలు, ప్రాజెక్టులు రావాలని, మౌలిక సదుపాయలు ఏర్పడాలని కోరుకుంటారు. టోక్యో, బీజింగ్ లాంటి నగరాలతో వాళ్లకు అవసరం లేదు. సంబంధమూ లేదు. అమరావతి రాజధానికి శంకుస్థాపన చేసి నాలుగేళ్ళు కావస్తుంటే ఇంతవరకు ఒక్క శాశ్వత నిర్మాణం లేదు. అన్నీ వర్షమొస్తే నీళ్ళు కారే తాత్కాలిక భవనాలే! కేంద్రం పంపిన నిధులు వృధా చేసారు. అమరావతిలో నిర్మాణాలంటేనే భారీ ఖర్చుతో కూడుకున్న పని! మిగతా ప్రాంతాలలో నిర్మాణానికి చదరపు అడుగుకు రెండువేల రూపాయలు ఖర్చు అయితే అమరావతిలో మాత్రం చదరపు అడుగు నిర్మాణానికి 10వేలు దాటుతుంది. ఈ లెక్కన చంద్రబాబు కలలు కంటున్న రాజధాని నగరం పూర్తి కావాలంటే ప్రతి ఏటా మన రాష్ట్ర బడ్జెట్ కాదు, కేంద్ర బడ్జెట్‌ను కేటాయించినా సరిపోదేమో?

అయినా చేసిన అప్పులతో అభివృద్ధినంతా ఒక చోట కేంద్రీకరించడమేమిటి? హైదరాబాద్‌లో మనం చేసిన తప్పే అది కదా! చంద్రబాబు దానిని అమరావతి రూపంలో రిపీట్ చేస్తున్నాడు. చంద్రబాబు ఇలా తన పిచ్చి కలల రాజధాని కోసం అప్పులు చేసుకుంటూ పోతే రేపు రాష్ట్రాన్ని అమ్మకానికి పెట్టాల్సివస్తుందేమో!

# సేవకుడే.. సైనికుడు

(మొదటి పేజీ తరువాయి)

దేశం పట్ల ఆయనకున్న భక్తిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఆయనకు ఈ బాధ్యతను కట్టబెట్టింది! తెలుగు తేజానికి సమున్నత పీఠం దక్కింది. శాస్త్ర సాంకేతిక రంగంలో అసామాన్యమైన ప్రతిభాపాటవాలతో ముందుకు దూసుకువెళ్తున్న ప్రఖ్యాత సీనియర్ శాస్త్రవేత్త, మన నెల్లూరీయుడైన డా. గుండ్రా సతీష్‌రెడ్డికి దేశంలోనే ఎంతో ప్రతిష్టాత్మకమైన రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ(డిఆర్‌డిఓ) అధిపతిగా అత్యున్నత స్థానం లభించింది. డిఆర్‌డిఓ వంటి బృహత్తరమైన సంస్థకు అధిపతిగా ఆయన నియమితులు కావడం మన జిల్లాకు, రాష్ట్రానికే కాదు..తెలుగుజాతికీ...మొత్తంగా మన దేశానికే గర్వకారణం. డిఆర్‌డిఓ ఛైర్మెన్ పదవిని అధిష్టించిన తెలుగువారిలో సతీష్‌రెడ్డి రెండవ వారు. గతంలో డాక్టర్ సూరి భగవంతం ఈ బాధ్యతలు నిర్వర్తించివున్నారు. చిన్న వయసులోనే డిఆర్‌డిఓ వంటి బృహత్తర రక్షణసంస్థకు అధిపతిగా నెల్లూరు ముద్దుబిడ్డ సతీష్‌రెడ్డి నియమితుడు కావడం కూడా ఒక రికార్డే.

## సామాన్య రైతు కుటుంబం నుంచి శాస్త్రసాంకేతిక రంగానికి...

సతీష్‌రెడ్డి స్వస్థలం నెల్లూరుజిల్లా ఆత్మకూరు మండలంలోని మహిమలూరు గ్రామం. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఆయన మహిమలూరులో ప్రాధమిక విద్యాభ్యాసం అనంతరం నెల్లూరులో ఇంటర్ చదివారు. ఆ తర్వాత అనంతపురం జెఎన్‌టియు నుంచి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ పూర్తిచేశారు. హైదరాబాద్ జెఎన్‌టియు నుంచి ఎంఎస్, పిహెచ్‌డి పట్టాలు అందుకున్నారు.

## అంచలంచలుగా ఎదుగుతూ...

సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన సతీష్‌రెడ్డి శాస్త్రసాంకేతిక రంగంలో ప్రతిభతో రాణిస్తూ 1985లో రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థలో శాస్త్రవేత్తగా చేరారు. భారత క్షిపణి పితామహుడు, మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం ఆయన్ను ఏరికోరి నేవిగేషన్ విభాగంలో నియమించారంటే సతీష్‌రెడ్డి ప్రతిభాపాటవాలు ఎంత ఉన్నతమైనవో ఊహించుకోవచ్చు. అబ్దుల్‌కలాం మానసపుత్రికైన హైదరాబాద్‌లోని రీసెర్చ్ సెంటర్ ఇమరత్‌లో చేరారు. కలాం మార్గదర్శకత్వంలో సతీష్‌రెడ్డి సమీకృత నిర్దేశ క్షిపణి అభివృద్ధి కార్యక్రమంలో చురుగ్గా పాలుపంచుకున్నారు. యువశాస్త్రవేత్తగా, అంచలంచలుగా ఎదిగారు. 2014లో కేంద్రం సతీష్‌రెడ్డిని విశిష్ట శాస్త్రవేత్తగా పరిగణించి పదోన్నతి కల్పించింది. 2015లో రక్షణశాఖ మంత్రికి శాస్త్రీయ సలహాదారుగా కూడా నియమించింది. శాస్త్ర సాంకేతికపరంగా జాతీయ విధానాలు రూపొందించడంలోను, క్షిపణుల సమర్థత కోసం రూపొందించిన రోడ్‌మ్యాప్‌లోనూ సతీష్‌రెడ్డి కీలకపాత్ర పోషించారు. డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం మిసైల్ కాంప్లెక్స్ లాబొరేటరీస్‌కి(క్షిపణులు) డైరెక్టర్ జనరల్‌గా కీలకమైన బాధ్యతలు నిర్వర్తించారు.

## కీలక వ్యవస్థలకు శ్రీకారం...

అగ్ని-1,2,3,4,5, పృథ్వి, ధనుష్, అస్త్ర, ఆకాశ్, బ్రహ్మోస్, నిర్భయ్, హెలీనా, నాగ్, ఎంఆర్ శామ్ వంటి క్షిపణుల్లోని కీలకవ్యవస్థలను సతీష్‌రెడ్డి ఎంతగానో అభివృద్ధి చేశారు. వ్యూహాత్మక ఆయుధాలు, ఏవియానిక్స్ టెక్నాలజీ రూపకల్పనలో విశేష అనుభవం గడించిన సతీష్‌రెడ్డి 2013లో మే1న ఆర్‌సిఐకి డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 2014 సెప్టెంబర్‌లో విశిష్ట శాస్త్రవేత్తగా పదోన్నతి పొంది రక్షణ రంగంలో ఎన్నెన్నో ప్రయోగాల్లో తిరుగులేని విజయాలు సాధించారు. క్షిపణులు, వ్యూహాత్మక వ్యవస్థల విభాగం అధిపతి హోదాలో అనేకానేక అధునాతన ఆయుధాల రూపకల్పనకు, కీలకవ్యవస్థలకు శ్రీకారం చుట్టారు. స్వదేశీ ఆర్ఎఫ్, ఐఐఆర్ సీకర్ల అభివృద్ధికి దిశానిర్దేశం చేశారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ హోదాలో దేశంలో తొలి వెయ్యి కిలోల గైడెడ్ బాంబ్ అభివృద్ధి చేసి, దీర్ఘశ్రేణి స్మార్ట్ గైడెడ్ ఆయుధాల అభివృద్ధికి పునాదులు వేశారు. స్వదేశీ ఇనర్షియల్ సెన్సర్లు, ఉపగ్రహ ఆధారిత దిక్సూచి(శాట్‌నావ్) రిసీవర్లు, అధునాతన ఇనర్షియల్ నావిగేషన్ వ్యవస్థలు, నౌకా మార్గనిర్దేశ సాధనాల అభివృద్ధి ద్వారా అనేక ఆయుధాల ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడంలోనూ కీలకపాత్ర పోషించారు. ఏపీలోని కృష్ణాజిల్లా నాగాయలంక సముద్రతీరంలో క్షిపణి ప్రయోగకేంద్రం ఏర్పాటుకు చొరవ తీసుకున్నారు.

## ఎన్నెన్నో ప్రతిష్టాత్మక పురస్కారాలు...

శాస్త్ర సాంకేతికరంగంలో సతీష్‌రెడ్డి సేవలకు గుర్తింపుగా జాతీయ, అంతర్జాతీయస్థాయి పురస్కారాలెన్నో లభించాయి. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఫెలో ఆఫ్ రాయల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నేవిగేషన్, రాయల్ ఏరోనాటికల్ సొసైటీల నుంచి ఫెలోషిప్ ఆయన సాధించారు. అమెరికన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటిక్స్ అండ్ ఆస్ట్రోనాటిక్స్ అసోసియేట్ ఫెలోషిప్‌తో పాటు ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ నుంచి హోమి జె బాబా మెమోరియల్ గోల్డ్‌మెడల్ సాధించారు. రష్యాకి చెందిన ఫారిన్ మెంబర్ ఆఫ్ ది అకాడమీ ఆఫ్ నేవిగేషన్ అండ్ మోషన్ కంట్రోల్ సంస్థల్లో సభ్యునిగా ఎంపికైన తొలి భారతీయునిగా రికార్డు సృష్టించారు. ఇంకా అనేక వర్శిటీలు ఆయనకు గౌరవ డాక్టరేట్లు, ఘనమైన పురస్కారాలు అందజేశాయి. రక్షణరంగానికి విశిష్ట సేవలందిస్తున్న సతీష్‌రెడ్డికి రాష్ట్రప్రభుత్వం గత ఏడాది 'హంస' పురస్కారాన్ని ప్రదానం చేసింది. డిఆర్‌డిఓలో స్వదేశీ పరిజ్ఞాన రూకల్పన, అభివృద్ధికి, క్షిపణులు, వ్యూహాత్మక వ్యవస్థలు, వైమానిక పరిజ్ఞానం పెంపొందించేందుకు సతీష్‌రెడ్డి చేస్తున్న సేవలు అనన్య సామాన్యం. నేవిగేషన్ రంగంలో ఆయన రూపొందించిన అనేక పరికరాలను క్షిపణులు, ఇతర రక్షణ వ్యవస్థల్లో ఉపయోగిస్తున్నారు కూడా. పూర్తిస్థాయి స్వదేశీ పరిజ్ఞానంతో భారత రక్షణ రంగాన్ని మరింత పటిష్టం చేయాలనే సంకల్పంతో ఆయన తన లక్ష్యసాధనవైపు అకుంఠిత దీక్షతో అడుగులు వేస్తున్నారు. రక్షణ, క్షిపణి పరిశోధన రంగంలో దిగ్విజయంగా రాణిస్తూ.. రక్షణ రంగంలో భారత్‌ను తిరుగులేని శక్తిగా.. అగ్రగామిగా నిలిచేందుకు అహరహం శ్రమిస్తూ... దేశానికే గర్వకారణంగా నిలుస్తూ.. శాస్త్ర సాంకేతిక రంగాల్లో అత్యద్భుతమైన ప్రతిభతో ముందుకు దూసుకువెళ్తున్న డిఆర్‌డిఓ అధిపతి.. మన నెల్లూరీయుడైన సతీష్‌రెడ్డికి..'లాయర్' శుభాకాంక్షలు.

# నెల్లూరు కీర్తి శిఖరానికి...
# అభినందనల వెల్లువ





తెలుగు ప్రజలు, ముఖ్యంగా నెల్లూరీయులు గర్వించదగ్గ శాస్త్రవేత్త గుండ్ర సతీష్‌రెడ్డి దేశ రక్షణ పరిశోధనా అభివృద్ధి సంస్థ(డిఆర్‌డిఓ) ఛైర్మెన్‌గా నియమితులు కావడంపై జిల్లాలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయాలకతీతంగా అన్ని పార్టీల నాయకులు ఆయనను అభినందనలతో ముంచెత్తారు. ఆగష్టు 26వ తేదీన నెల్లూరు టెక్కేమిట్టలోని తన నివాసంలో వున్న సతీష్‌రెడ్డిని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆర్.ముత్యాలరాజు, జాయింట్ కలెక్టర్ వెట్రి సెల్వీ, బీజేపీ నాయకులు, వివిధ రంగాల ప్రముఖులు విచ్చేసి అభినందించారు.



## 3న ఇస్కాన్‌లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

నెల్లూరు ఇస్కాన్ సిటిలోని అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంఘం(ఇస్కాన్) మందిరంలో సెప్టెంబర్ నెల 3వ తేదీన ఉదయం నుండి రాత్రి వరకు శ్రీ కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 3వ తేదీ శ్రీ రాధాకృష్ణుల అభిషేక మహోత్సవం, భజన కీర్తనలు, ఊయలలో బాలకృష్ణుడు, విజేతలకు బహుమతులు ప్రదానం, శుకదేవస్వామి ప్రవచనము, శ్రీ రాధాకృష్ణుల అభిషేక మహోత్సవం, మహా హారతి, 108 వంటకముల నివేదన, శ్రీకృష్ణ జన్మాష్టమి మహాప్రసాద వితరణ జరుగుతుందన్నారు. 4వ తేది వివిధ పూజలు, కీర్తనలు, అభిషేకాలు, నందనోత్సవ విందు భోజనాలు నిర్వహించనున్నారు.




## ద్వితీయ వర్ధంతి



ప్రముఖ న్యాయవాది, మా ఇంటి దైవం

**గునుపాటి ఆదిశేషారెడ్డి గారు**

పరమపదించి తేది. 03.09.2018కి రెండేళ్ళు గడవనున్న సందర్భంగా

ఆ పుణ్యమూర్తిని స్మరిస్తూ...

వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కుమారులు - కోడళ్ళు

గునుపాటి శ్రీనివాసులురెడ్డి - సింధు

గునుపాటి మురళీకృష్ణారెడ్డి - ప్రతిమ

కుమార్తెలు - అల్లుళ్ళు

ఉప్పల విజయలక్ష్మి - సుదర్శన్‌రెడ్డి

లేట్ పెనుబోలు పద్మజ - చంద్రశేఖర్‌రెడ్డి

పోలకూరు మాధవి - పద్మాకర్‌రెడ్డి

మనుమలు, మనుమరాళ్ళు

ముదిమనుమలు - ముదిమనుమరాళ్ళు

మరియు

ఇతర కుటుంబసభ్యులు

Edited, Published, Printed & Owned by **THUNGA SIVAPRABHATH REDDY**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at **Roopa Graphics**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-**THUNGA SIVAPRABHATH REDDY,** Executive Editor-**G.SREENIVASULU REDDY**. e-mail: roopagroup@yahoo.com